News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :359 | ఖమ్మం | బుధవారం ఫిబ్రవరి 12, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## అవి ప్రపంచాన్ని ఏలబోతున్నాయి

- తెలంగాణలో మౌలిక సదుపాయాలకు ఎలాంటి లోటు లేదన్న మంత్రి
- ఐటీలో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తామన్న శ్రీధర్ బాబు
- సాంకేతికత ప్రతి ఒక్కరికీ చేరాలని తమ ప్రభుత్వం పని చేస్తోందని వ్యాఖ్య
- చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌ను పరామర్శించిన మంత్రి



ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), మిషన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ ప్రపంచాన్ని ఏలబోతున్నాయని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలకు ఎలాంటి లోటు లేదని, గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో 32వ హైసియా (హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్) సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ, ఐటీలో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తామని అన్నారు. కంపెనీలకు బెస్ట్ స్కిల్స్ అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఏఐ, మిషన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి సాంకేతికతను ఇప్పటికే మనం అందిపుచ్చుకున్నామని మంత్రి అన్నారు. రాష్ట్రంలో

వివరాలు 2లో..



# 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయం

- పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమన్న కేసీఆర్
- పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజలే బుద్ధి చెబుతారన్న కేసీఆర్
- స్టేషన్ ఘనపూర్‌లో కేటీఆర్ ఓటమి ఖాయమని జోస్యం

హైదరాబాద్: తెలంగాణలో ఉప ఎన్నికలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం (ఫిబ్రవరి 11) స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ తాజా రాజకీయ పరిస్థితులపై కేసీఆర్ ఆరా తీశారు. అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బుద్ధి చెబుతారని అన్నారు. స్టేషన్ ఘనపూర్‌లోను ఉప ఎన్నిక వస్తుందని.. కడియం శ్రీహరి ఓడిపోయి మళ్లీ రాజయ్య ఎమ్మెల్యేగా గెలుస్తాడని కేసీఆర్ జోస్యం చెప్పారు. 2023 నవంబర్లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలైన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ పరాజయం చెందటంతో ఆ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పారు. బీఆర్ఎస్‌కు

వివరాలు 2లో..

## జన్మలో రాజకీయాల జోలికి వెళ్లను... నా ఆశయ సాధనకు పవన్ ఉన్నాడు


- బ్రహ్మానందం, రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో బ్రహ్మ ఆనందం
- హైదరాబాదులో ప్రీ రిలీజ్ ఈవెంట్
- ముఖ్య అతిథిగా విచ్చేసిన మెగాస్టార్ చిరంజీవి



బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం బ్రహ్మా ఆనందం. ఇందులో బ్రహ్మానందం తాతగా, రాజా గౌతమ్ ఆయన మనవడిగా నటించారు. తాజాగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్

వివరాలు 2లో..

## రాజకీయాలకు అతీతంగా ఎస్సీలకు మంచి చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం



రాజకీయ ప్రయాజ నాలకు అతీతంగా.. మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేయాలనే మంచి ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం ఉందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, మాదిగ ఉపకులాల ప్రతినిధులు మంగళవారం (ఫిబ్రవరి 11) సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికపై ఈ సందర్భంగా చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..

వివరాలు 2లో..

## జైల్లో పెడతామని బెదిరిస్తున్నా.. రేవంత్ రెడ్డితో పోరాటం చేస్తున్నాం

- పువ్వాడ అజయ్ నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్
- ముగ్గురు మంత్రులు కలిసి ఖమ్మం జిల్లాలో ఏకగ్రీవానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపణ
- బీఆర్ఎస్ ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లోనే ఉంటోందన్న కేటీఆర్



ఏడాది కాలంగా కేసులు పెట్టి వేధిస్తున్నా, విచార ణల పేరిట పిలిచి జైల్లో పెడతామని బెదిరిస్తున్నా ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పోరాటం చేస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై ఇక ముందు కూడా కొట్లాడతామన్నారు. హైదరాబాద్‌లోని

వివరాలు 2లో..

## దూసుకొచ్చిన మృత్యువు

- కుంభమేళా నుంచి తిరిగొస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం
- మధ్యప్రదేశ్‌లో ఘటన
- నాచారం నుంచి మినీ బస్సులో కుంభమేళాకు వెళ్లిన 12 మంది
- మంగళవారం ఉదయం జబల్ పూర్ సమీపంలో లారీని ఢీ కొట్టిన మినీ బస్సు

హైదరాబాద్‌లోని నాచారం నుంచి ఎనిమిది మంది మిత్రులు ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాకు ఉత్సాహంగా బయల్దేరి వెళ్లారు. పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం మినీ బస్సులో తిరుగు ప్రయాణమయ్యారు. మార్గంమధ్యలో లారీ రూపంలో మృత్యువు దూసుకొచ్చింది. మధ్యప్రదేశ్ జబల్‌పూర్ జిల్లా సిహెూరా వద్ద మంగళవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు

వివరాలు 2లో..



## వీఐపీల కోసం కొత్త బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు సిద్ధం చేస్తున్న ఏపీ ప్రభుత్వం




- వీఐపీల భద్రత కోసం 10 కొత్త వాహనాల కొనుగోలుకు ఏపీ సర్కార్ నిర్ణయం
- రూ. 9.2 కోట్లతో ఈ వాహనాలను సిద్ధం చేసేందుకు రాష్ట్ర హెూంశాఖ ఉత్తర్వులు
- 10 ఫార్చ్యూనర్ వాహనాలు కొనుగోలు చేసి వాటిని బుల్లెట్ ప్రూఫ్ గా మార్చాలని ఆదేశాలు

వివరాలు 2లో..

## ఢిల్లీ లిక్కర్ స్కాంతో పోల్చితే ఏపీ లిక్కర్ స్కాం 10 రెట్లు పెద్దది

- లోక్ సభలో జీరో అవర్
- ఏపీ లిక్కర్ స్కాం అంశాన్ని ప్రస్తావించిన ఎంపీ సీఎం రమేశ్
- 2019-24 మధ్య కాలంలో లిక్కర్ పాలసీ మార్చారని ఆరోపణ



బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ ఇవాళ లోక్ సభ జీరో అవర్ లో కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో భారీ లిక్కర్ స్కాం జరిగిందని అన్నారు. రూ.2,500 కోట్ల ఢిల్లీ లిక్కర్ స్కాంతో పోల్చితే ఏపీ లిక్కర్ స్కాం 10 రెట్లు పెద్దది అని వెల్లడించారు. 2019–2024

వివరాలు 2లో..

## విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించా



- ఢిల్లీలో కేంద్రమంత్రి కుమారస్వామితో పురందేశ్వరి భేటీ
- స్టీల్ ప్లాంట్ అంశం ప్రస్తావించానని వెల్లడి
- ప్లాంట్ ఉద్యోగులకు ప్రతి నెల జీతాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారని వివరణ

రాజమండ్రి ఎంపీ, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నేడు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామితో భేటీ అయ్యారు. అనంతరం

వివరాలు 2లో..

## జగన్ హయాంలో లిక్కర్ స్కాంపై త్వరలోనే చర్యలు

- గత ప్రభుత్వ హయాంలో భారీ లిక్కర్ స్కాం జరిగిందన్న కొల్లు రవీంద్ర
- తప్పు చేసిన వాళ్లు తప్పించుకోలేరని వ్యాఖ్యలు
- కల్లు గీత కార్మికులకు మద్యం దుకాణాలు కేటాయిస్తున్నామని వెల్లడి
- జగన్ ఓర్వలేక కోర్టుకు వెళ్లారని విమర్శలు

వివరాలు 2లో..



## కులగణన సర్వే ఫారాలు పంపినం.. వివరాలు ఇవ్వండి



కులగణన సర్వేపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తెలంగాణ ప్రభుత్వానికి సవాల్ విసిరిన సంగతి తెలిసిందే.. రీసర్వే చేస్తే కేసీఆర్ తో సహా తాను కూడా కులగణన సర్వేలో పాల్గొంటానని అన్నారు కేటీఆర్. కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. మాజీ సీఎం కేటీఆర్,

వివరాలు 2లో..

# 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయం

- మొదటి పేజి తరువాయి
రాజీనామా చేసిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంక్రటావు, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది.
సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇప్పటికే పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ సెక్రటరీ నోటీసులు జారీ చేసి.. పార్టీ మార్పుకు గల కారణాలను లిఖితపూర్వకంగా సమర్పించాలని ఆదేశించారు. బీఆర్ఎస్ నేతలు దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లపై సుప్రీం కోర్టులో విచారణ నడుస్తోంది. సుప్రీంకోర్టులో తీర్పు తమకు అనుకూలంగా వస్తుందని.. ఎమ్మెల్యేలు పార్టీ మారిన నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ శ్రేణులు ధీమాగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ పై విధంగా కామెంట్స్ చేశారు. తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు స్టేట్ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారాయి. మరీ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందో చూడాలి.

# అవి ప్రపంచాన్ని ఏలబోతున్నాయి

- మొదటి పేజి తరువాయి
సాంకేతిక వినియోగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నారని అన్నారు. హైదరాబాద్ అంతర్జాతీయ పారిశ్రామిక, ఐటీ హబ్‌గా ఉందని ఆయన చెప్పారు.సాంకేతికత ప్రతి ఒక్కరికీ చేరాలని తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అంతరిక్షంలో, సైన్యంలో సాంకేతికత పెరిగిందని, అందుకే మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని మంత్రి వ్యాఖ్యానించారు. దేశీయ ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ వాటా క్రమంగా పెరుగుతోందని అన్నారు. ఐటీ రంగంలో నియామకాలు కూడా హైదరాబాద్‌లో పెరుగుతున్నట్లు చెప్పారు.

**రంగరాజన్‌ను పరామర్శించిన మంత్రి**

చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌ను మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాముడి పేరుతో దాడులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రంగరాజన్‌పై జరిగిన దాడిని తమ ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఇలాంటి ఘటనలను తమ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. దాడికి పాల్పడిన వారిని పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు.

# కులగణన సర్వే ఫారాలు పంపినం.. వివరాలు ఇవ్వండి

- మొదటి పేజి తరువాయి
మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులకు కులగణన సర్వే ఫారాలు పోస్ట్ చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్. మొన్నటి సర్వేలో పాల్గొనని మీరు ఇప్పుడు ఈ ఫారాల నింపి పంపాలని కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను కోరారు పొన్నం. ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు పొన్నం ప్రభాకర్.
తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే మార్గదర్శకంగా కులగణన సర్వే చేపట్టిందని.. ఎవరి లెక్క ఎంతో తేలాలని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చెప్పారని అన్నారు. రాంగ్ డైరెక్షన్ పోయేలా బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రవర్తిస్తున్నాయని.. ఆ రెండు పార్టీలకు కుల గణనపై మాట్లాడే నైతిక అర్హత లేదని మండిపడ్డారు పొన్నం.మొన్నటి సర్వేలో పాల్గొనని కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావు కు ఫామ్ లు పంపుతున్నామని అన్నారు.
ప్రణాళిక సంఘం ఆద్వర్యంలో కులగణన సర్వే చేశామని.. ఇప్పుడైనా వివరాలు ఇస్తే.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులకు మాట్లాడే అవకాశం ఉంటుందని అన్నారు. సర్వేలో పాల్గొనని వారికి మాట్లాడే హక్కు లేదని అన్నారు పొన్నం. బీజేపీకి చేతనైతే దేశవ్యాప్త సర్వేకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి అనుమతి తీసుకోవాలని.. నిర్ణయం నుంచి నివేదిక దాకా నివేదిక నుంచి నిధుల దాకా ఎలా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.
బీసీలకు న్యాయం చేసేలా కృషి చేస్తున్నామని.. మేధావులు, అన్ని కులాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని అన్నారు.బీసీలలో ముస్లీం మైనారిటీ అనేది ఇప్పుడు కొత్తది కాదని..అర్బన్ నక్సల్స్ పేరుతో ఒక సెక్షన్ క్రిందకు నెట్టవద్దని అన్నారు.
ఎర్ర చొక్కా వేసుకున్న వాళ్ళంతా నక్సల్స్ అనడం సరైన పద్దతి కాదని.. ప్రగతిశీల భావాలు కలిగిన తాను నిన్న నామినేషన్ సందర్భంగా ఎర్ర చొక్కా వేసుకున్నానని.. అంతమాత్రాన నేను నక్సలైట్ ను అవుతానా అంటూ ప్రశ్నించారు మంత్రి పొన్నం ప్రభాకర్.

# దూసుకొచ్చిన మృత్యువు

- మొదటి పేజి తరువాయి
ప్రమాదంలో నగరానికి చెందిన ఆరుగురు యాత్రికులతో పాటు వాహనం డ్రైవర్ దుర్మరణం చెందారు. మరో ఇద్దరు తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుల్లో ఐదుగురు నాచారం, మరో ఇద్దరు తార్నాక, మూసారాంబాగ్‌కు చెందిన వారున్నారు. మినీ బస్సు వెనుక ఉన్న కారును సైతం లారీ ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న వనపర్తి జిల్లా చిన్నమందడి వాసులు ఇద్దరు గాయపడ్డారు. వివరాలిలా ఉన్నాయి.

**ఎనిమిది మంది మిత్రులు కలిసి..**

హైదరాబాద్ నాచారంలోని కార్తికేయనగర్ కాలనీ అధ్యక్షుడు సూరకంటి మల్లారెడ్డి(64), అదే కాలనీకి చెందిన రాంపల్లి రవికుమార్(56), బోరంపేట్ సంతోష్‌కుమార్(47), శ్రీరాం బాలకృష్ణ(62), రాఘవేంద్రనగర్ నివాసి సోమవరం శశికాంత్(37), మూసారాంబాగ్‌కు చెందిన కన్నారి ఆనంద్‌కుమార్(47), తార్నాక గోకుల్‌నగర్ నివాసి టీవీ ప్రసాద్(55), చైతన్యపురికి చెందిన సుంకూజు నవీన్ కుమార్(45) మిత్రులు. వీరంతా కలిసి ఏటా ఏదో ఒక ప్రాంతానికి విహారయాత్రకు వెళ్లొస్తుంటారు. ఈ ఏడాది మహా కుంభమేళాకు వెళ్లాలని నెల రోజులు ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. వారం రోజులపాటు ఉత్తరాదిలోని పుణ్యక్షేత్రాలను చుట్టిరావాలని మినీ బస్సులో శనివారం కార్తికేయనగర్ నుంచి బయల్దేరారు. ప్రయాగ్‌రాజ్‌లో సోమవారం పుణ్యస్నానాలు చేశారు. రాత్రి తిరుగుప్రయాణమయ్యారు. మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లా సిహోరా ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ రహదారిపై అపసవ్య దిశలో దూసుకొచ్చిన సిమెంట్ బస్తాల లారీ తొలుత గుంతలో పడి.. ఎగిరి వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సుపై పడింది. దీంతో టెంపో నుజ్జునుజ్జయింది. ఈ ఘటనలో మినీ బస్సులోని మల్లారెడ్డి, రవికుమార్, సంతోష్‌కుమార్, శశికాంత్, ఆనంద్‌కుమార్, ప్రసాద్‌లతో పాటు ఎర్రగుంటకు చెందిన డ్రైవర్ కల్యారి బాలరాజు(38) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. శ్రీరాం బాలకృష్ణ, సుంకూజు నవీన్ గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అదే లారీ.. మినీ బస్సు వెనక ఉన్న మరో కారునూ ఢీకొంది. అందులో ప్రయాణిస్తున్న వనపర్తి జిల్లా పెద్ద మందడి మండలం చిన్నమందడి గ్రామానికి చెందిన సూర్యచంద్రారెడ్డి, డి.శ్రీనివాస్ గాయపడ్డారు. క్షతగాత్రులిచ్చిన ఫోన్ నంబర్ల ద్వారా అక్కడి కలెక్టర్, పోలీసులు నాచారం పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందజేశారు. జబల్‌పూర్ ప్రమాదంలో మరణించినవారి మృతదేహాలను హైదరాబాద్‌కు చేరవేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు.

**మృత్యువు అంచుల దాకా వెళ్లి బయటపడ్డాం**

వనపర్తి జిల్లా పెద్ద మందడి మండలం చిన్నమందడి గ్రామస్థులు కొందరు ఈ నెల 6న కారులో ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లారు. వీరిలో సూర్యచంద్రారెడ్డి, డి.శ్రీనివాస్, జె.శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి ఉన్నారు. 8న అక్కడకు చేరుకున్నారు. 9న అయోధ్య, 10న కాశీవిశ్వనాథుని దర్శనం చేసుకుని 11న హైదరాబాద్‌కు కారులో బయలుదేరారు. ప్రమాద ఘటనలో త్రుటిలో ప్రాణాలతో బయటపడ్డారు. “సిమెంటు లారీ ఒక్కసారిగా మావైపు దూసుకొచ్చింది. బస్సు నుజ్జునుజ్జు కావడం కళ్లారా చూశాం. మా కారు డ్రైవర్ బ్రేకు వేసే ప్రయత్నంలో ఉండగానే లారీ వేగంగా మా వాహనాన్ని ఢీకొట్టి ఆగిపోయింది. లారీ కాస్త ముందుకొచ్చి ఉంటే మా ప్రాణాలూ పోయేవి. హైదరాబాద్ వైపు వస్తున్న తోటి యాత్రికులు తమ వాహనాల్లో జబల్‌పుర్‌లోని ఆసుపత్రిలో చేర్పించారు. ప్రథమ చికిత్స అనంతరంహైదరాబాద్‌కు బయలుదేరాం’అని తెలిపారు.

**సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి**

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురి మృతిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసాయం అందేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
ఘటనపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వ అధికారులతో మాట్లాడారు. మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాలని, గాయపడినవారికి చికిత్స అందించాలని సూచించారు. బాధిత కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. ప్రమాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సంతాపం ప్రకటించారు.

# జన్మలో రాజకీయాల జోలికి వెళ్లను... నా ఆశయ సాధనకు పవన్ ఉన్నాడు

- మొదటి పేజి తరువాయి
హైదరాబాదులో నిర్వహించగా, మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లోకి వెళ్లడం వల్ల తన జీవితంలో వచ్చిన మార్పులను వివరించారు. “ఇక నేను ఎప్పటికీ రాజకీయాల జోలికి వెళ్లను. నా ఆశలు, ఆశయాలు నెరవేర్చడానికి, ప్రజాసేవ చేయడానికి పవన్ కల్యాణ్ ఉన్నాడు... ఇక నేను పూర్తిగా సినిమా రంగానికే అంకింత అవుతాను. ఇటీవల నేను పలువురు పెద్ద రాజకీయ నాయకులను కలుస్తుండడంతో చాలామంది సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అలాంటిదేమీ లేదు... రాజకీయంగా నేను ఎలాంటి ముందడుగు వేయడంలేదు. చిత్ర పరిశ్రమలోనే ఉంటాను. రాజకీయాల్లోకి వెళ్లిన తర్వాత నేను ఎంతో ఒత్తిడి అనుభవించాను. నన్ను మాటలు అన్నవాడ్ని, ఏమీ అనని వాడ్ని కూడా తిట్టాల్సి వచ్చేది. ఏం తిట్టాలో కూర్చుని మరీ రాసుకోవాల్సి వచ్చేది. నేను గంభీరంగా మారిపోవడం చూసి ఓ రోజు సురేఖ అడగనే అడిగింది... ఏంటండీ మీరు అసలు నవ్వడమే మానేశారు అంది. నాకే అనిపించింది... నాలోని హాస్య గ్రంథులు దొబ్బేశాయా అనుకున్నాను. కానీ రాజకీయాల నుంచి మళ్లీ సినిమాల్లోకి వచ్చాక నాలోని వినోదం మళ్లీ వచ్చింది” అని చిరంజీవి వివరించారు.

## శివరాత్రి పండుగ నేపథ్యంలో అధికారులతో కొండా సురేఖ సమీక్ష

మహాశివరాత్రి పండుగ నేపథ్యంలో తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సచివాలయంలో ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని శైవ క్షేత్రాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఫిబ్రవరి 25 నుండి 27వ తేదీ వరకు మూడు రోజుల పాటు మహా శివరాత్రి వేడుకలు జరగనున్నాయని ఆమె అన్నారు.వేములవాడ, కాళేశ్వరం, కీసర, ఏడుపాయలు, రామప్ప, మేళ్ల చెరువు, పానగల్లు, పాలకుర్తి, వెయ్యిస్థంభాల గుడి, మెట్టుగుట్ట దేవాలయం, కాశీబుగ్గ శివాలయం, భద్రకాళి గుడి తదితర దేవస్థానాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని, ఆయా దేవస్థానాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆమె అన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించా

- మొదటి పేజి తరువాయి
ఆమె మాట్లాడు తూ, విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల సమస్యలపై కేంద్ర మంత్రితో చర్చించానని వెల్లడించారు. ఉద్యోగులకు ప్రతి నెల జీతాలు అందేలా చూస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ భేటీలో కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి... కుమారస్వామికి వినతి పత్రం కూడా సమర్పించారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలు, ఫొటోలను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాంతో పోల్చితే ఏపీ లిక్కర్ స్కాం 10 రెట్లు పెద్దది

- మొదటి పేజి తరువాయి
మధ్య కాలంలో మద్యం విధానాన్ని మార్చారని ఆరోపించారు.
ప్రైవేటు దుకాణాలను మద్యం అమ్మకాల బాధ్యతల నుంచి తప్పించి, ఆ బాధ్యతను ప్రభుత్వ దుకాణాలకు అప్పగించారని సీఎం రమేశ్ వివరించారు. ఐదేళ్లలో రూ. లక్ష కోట్లకు పైగా అమ్మకాలు జరిగాయని తెలిపారు. మొత్తం లావాదేవీలు పూర్తిగా నగదు రూపంలోనే జరిగాయని, ఒక్కటి కూడా డిజిటల్ ట్రాన్సాక్షన్ జరపలేదని అన్నారు. ఉద్యోగులను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించుకున్నారని తెలిపారు.

## రాజకీయాలకు అతీతంగా ఎస్సీలకు మంచి చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం

- మొదటి పేజి తరువాయి
ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు ఎలాంటి న్యాయ పరమైన చిక్కులు ఎదురు కావొద్దన్న ఆలోచనతో ప్రక్రియను చట్టబద్ధంగా ముందుకు తీసుకువెళ్లామని తెలిపారు.
అందులో భాగంగానే తొలుత అసెంబ్లీలో చర్చించి, కేబినెట్ సబ్ కమిటీని నియమించడంతో పాటు న్యాయ కమిషన్ ఏర్పాటు చేశామని వివరించారు. సాధ్యమైనంత తొందరగా సదరు నివేదికలను తెప్పించి, కమిషన్ సిఫార్సులను కేబినెట్ లో, ఆ తర్వాత అసెంబ్లీలో ఆమోదించామని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. అనంతరం మంద కృష్ణ మాట్లాడుతూ.. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ అంశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారని ఈ సందర్భంగా అభినందించారు. వర్గీకరణ ప్రక్రియను ఒక నిబద్ధతతో చేపట్టిన ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక సోదరుడిగా అండగా ఉంటానని పేర్కొన్నారు. కాగా, ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సమస్యలు, అభ్యంతరాలను కేబినెట్ సబ్ కమిటీతో పాటు కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంద కృష్ణ మాదిగకు సూచించారు. ఈ భేటీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, మాదిగ ఉపకులాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జైల్లో పెడతామని బెదిరిస్తున్నా రేవంత్ రెడ్డితో పోరాటం చేస్తున్నాం

- మొదటి పేజి తరువాయి
మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో జరిగిన ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసులను అడ్డం పెట్టుకొని ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వారి కుట్రల్ని బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకుంటారని అన్నారు. ఖమ్మం జిల్లాలో 2014 తర్వాత బీఆర్ఎస్ ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. పువ్వాడ అజయ్ వంటి నాయకులు ఓడిపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రత్యేక రాజకీయ సమీకరణాల కారణంగా పార్టీ ఓడిపోయిందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లోనే ఉంటోందన్నారు. ఖమ్మంలో ఇటీవల వరదలు వస్తే అందరికీ పువ్వాడ అజయ్ గుర్తుకువచ్చాడన్నారు. వరదల సమయంలో జిల్లా మంత్రుల వల్ల పైసా ఉపయోగం కనిపించలేదని విమర్శించారు.
కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేకపోవడంతో ఎంతో నష్టపోయామనే అభిప్రాయంతో తెలంగాణ ప్రజలు ఉన్నారని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. త్వరలో తాను ఖమ్మంలో పర్యటిస్తానని కేటీఆర్ అన్నారు.

## జగన్ హయాంలో లిక్కర్ స్కాంపై త్వరలోనే చర్యలు

:మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ఏపీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో భారీ లిక్కర్ స్కాం చోటుచేసుకుందని అన్నారు. జగన్ హయాంలో లిక్కర్ స్కాంపై త్వరలోనే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని వ్యాఖ్యానించారు.
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు మద్యం షాపులు కేటాయిస్తుంటే జగన్ ఓర్వలేక కోర్టుకు వెళ్లారని విమర్శించారు. మద్యంలో దోపిడీ చేస్తున్నారంటూ తమపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.
జగన్ నాసిరకం మద్యం ఇస్తే, తాము అధికారంలోకి వచ్చాక నాణ్యమైన మద్యం ఇస్తున్నామని, మంచి బ్రాండ్లు అందుబాటులోకి తీసుకువచ్చామని కొల్లు రవీంద్ర వివరించారు. మద్యం నాణ్యతలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. బెల్టు షాపులు నడిపిన చరిత్ర జగన్ ది అని వ్యాఖ్యానించారు.

## వీఐపీల కోసం కొత్త బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు సిద్ధం చేస్తున్న ఏపీ ప్రభుత్వం

ఏపీలోని కూటమి ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. రూ. 9.2 కోట్లతో 10 కొత్త బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను సిద్ధం చేసేందుకు సంబంధించి రాష్ట్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం చంద్రబాబుతో పాటు వీఐపీల భద్రత కోసం కొత్త బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపింది. 10 టయోటా ఫార్చ్యూనర్ వాహనాలు కొనుగోలు చేసి, వాటిని బుల్లెట్ ప్రూఫ్ గా మార్చాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రాష్ట్రంలో నిత్యం ఎక్కడో అక్కడ... ఎప్పుడో అప్పుడు వీఐపీలు పర్యటిస్తున్నారు. వారికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాగే ప్రభుత్వంలోని పెద్దలు కూడా తరచు వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. వారిని దృష్టిలో పెట్టుకుని తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇక గతంలో ఉన్న వాహనాలకు ఈ కొత్త బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు అదనం కానున్నాయి.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్లో పాతబడ్డ పాఠశాల భవనం కొత్తదైంది




**సి.కే న్యూస్ ఫిబ్రవరి 11 హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా ధర్మసాగర్ మండల విద్యాధికారి, డాక్టర్ రామ్ధన్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించిన సమయంలో , పాఠశాల ప్రాంగణంలోని వెనుక భాగంలో గల భవనాన్ని గుబురుగా, దట్టంగా అడవిని తలపించే విధంగా పిచ్చి చెట్ల మధ్య నిరుపయోగంగా ఉన్నట్టుగా గమనించారు . పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ సహాయంతో ముళ్ళ చెట్లను తొలగించుకొని లోపలికి వెళ్లి భవనాన్ని పరిశీలించారు.భవన తలుపులు ,కిటికీలు చెదలు పట్టి ఉండడం గమనించారు .కానీ ,భవనం మాత్రం చెక్కు చెదరకుండా ఉన్నది .మండల%శీ% లోని ఉపాధ్యాయుల, విద్యార్థుల విద్యాపరమైన అవసరాల కోసం ఈ భవనాన్ని ఎలాగైనా ఉపయోగంలోకి తీసుకురావాలని తలంచి వెంటనే పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుల ధర్మ ప్రకాష్ మరియు ఉపాధ్యాయులతో చర్చించి భవన సక్రమ వినియోగానికి ఆర్థికపరంగా తన సొంత డబ్బులతో సహాయం చేస్తానని ,తెలుపగా ఇంచార్జి మరియు ఉపాధ్యాయులు 7 రోజులపాటు నిర్మాణాత్మకంగా పనిచేయించారు . మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ తన సొంత డబ్బులు 30 వేలకు పైగా వెచ్చించి డోజర్ తో భవన పరిసరాలు శుభ్రం చేయించడం, ఇనుప తలుపులు చేయించడం , ఇతరత్రా మరమ్మతులు చేయించారు కేవలం నెల రోజుల్లోనే భవనాన్ని ఉపయోగానికి తీసుకొచ్చారు . మండల విద్యాధికారి పనితీరుకు స్పందించి తమ వంతు సహాయంగా మండలంలోని పెద్ద పెండ్యాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి , మరియు తాటికాయల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు సుమారు 25వేల సొంత డబ్బులు వెచ్చించి 50 కుర్చీలు , మూడు ఫ్యాన్లు ,బోర్డు స్టాండు ,టేబుల్ తదితర సామాగ్రిని అందజేశారు. ఈ భవనానికి, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం టీచింగ్ అండ్ లెర్నింగ్ సెంటర్ ,ధర్మసాగర్ గా నామకరణం చేసి రాబోయే రోజులలో అన్ని రకాల ఉపాధ్యాయుల శిక్షణలు , సమావేశాలు విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించేందుకు కార్యాచరణ చేస్తున్నారు .మండల విద్యాధికారి మరియు ఉపాధ్యాయులు కలిసి నిరుపయోగంగా ఉన్న భవనాన్ని ఉపయోగంలోకి తీసుకురావడం పట్ల అధికారులు, విద్యాభిమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం వడియారంలో



**ఫిబ్రవరి 11 ( సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండలం వడియారం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు, ఉపాధ్యాయులు వసంత, ప్రియదర్శిని, సంతోషిమాత పాల్గొన్నారు. డీఈఓ గా హర్షవర్ధన్, ఎంఈఓ గా భరత్, హెచ్.ఎం. గా శ్రీ చైత్ర వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

## పోలింగ్ విధుల పట్ల అవగాహన ఉండాలి.

- అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 11,** ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న జరుగనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఎన్నికల సిబ్బందికి సూచించారు.జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళిని అనుసరించి, జిల్లా పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలకు మొత్తం 74 మందికి ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పీవోలు, ఏపీవోలను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ భిన్నంగా ఉంటుందన్నారు. ఈ నెల 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నంబర్లు అందించి వారితో ఓటింగ్ జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీవోలు తమ పర్యవేక్షణలోనే ఉంచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి వెంకటేశ్వర చారి, ఎన్నికల సూపరిండెంట్ ధారా ప్రసాద్,డి ఎల్ ఎం టి పూసపాటి సాయి కృష్ణ, కిరణ్ కుమార్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మీడియా ముసుగులో అక్రమ వసూళు

- ప్రధాన నిందితుడు అరెస్ట్
- వివరాలు వెల్లడించిన డిఎస్పి రాజశేఖర్ రాజు




**నల్గొండ సీకే న్యూస్ పీబ్రవరి11:**ప్రభుత్వ అధికారుల పైన తప్పుడు, అబద్ధపు వార్తలు ప్రచురిస్తూ, అనంతరం వారిని బెదిరింపులకు గురి చేస్తూ, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న "క్రైమ్ మిర్రర్ ఈ-న్యూస్ పేపర్" స్టేట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో అయిన నాగుల ఆనంద్ కుమార్ నీ నల్లగొండ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.సహ-నేరస్తులయిన, తుప్పరి రఘు మరియు పెరబోయిన ఆంజనేయులు లని ఇదివరకే మిర్యాలగూడ పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ మాట్లాడారు.క్రైమ్ మిర్రర్ డిజిటల్ పేపర్" కు స్టేట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో అయిన నాగుల ఆనంద్ కుమార్ తనకు పరిచయస్తులైన తుప్పరి రఘు మరియు పేరబోయిన ఆంజనేయులు ల సహకారంతో, ఒక ముఠాగా ఏర్పడి, నల్లగొండ జిల్లాలోను, మరియు వికారాబాద్, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లోనూ, కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులను, వ్యాపారస్తులను లక్ష్యంగా చేసుకొని, అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో, తప్పుడు మరియు కల్పిత సమాచారంతో క్రైమ్ మిర్రర్ డిజిటల్ పత్రికలో ప్రచురణలు చేసి, అసత్య ప్రచారం చేసి, వారిని బెదిరించి డబ్బులు సంపాదించినారు.ఇటీవలే, సదరు నేరస్తులపైన, వారి ఆగడాల గురించి వచ్చిన ఫిర్యాదు పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు కాగా నల్లగొండ డి.ఎస్.పి. కె శివరాం రెడ్డి, పరిశోధన చేసి, సాక్ష్యాధారాలు సేకరించి, ఈరోజు ప్రధాన నిందితుడు అయిన నాగుల ఆనంద్ కుమార్ ను పట్టుబడి చేసి, అతని వద్ద నుండి, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండు కు పంపడం జరిగిందని తెలిపారు. సదరు నేరస్థుడి విచారణలో, మరికొన్ని దురాగతలు వెలుగులోకి వచ్చినాయి. మిగతా ఇద్దరు నేరస్తులను, మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు ను కూడా ఇదే విధంగా వేధించి, భయపెట్టి రెండు లక్షలు డిమాండ్ చేసిన, కేసుకు సంబంధించి, మిర్యాలగూడ టూ టౌన్ లో నమోదు అయిన కేసులో ఇటీవలే అరెస్టు చేసి రిమాండుకు పంపడం జరిగిందని తెలిపారు.

## సీఎంఏ లో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన పలమనేరు విద్యార్థులు





**పలమనేరు నియోజకవర్గం ఫిబ్రవరి 11 సి కె న్యూస్:**

ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంటెన్సీ వారు ఫిబ్రవరి 11 అనగా, ఈరోజు, విడుదల చేసిన సీఎంఏ ఫైనల్ పరీక్ష ఫలితాల్లో. ..పలమనేరు కు చెందిన, రిషబ్ ఆల్ ఇండియా మొదటి ర్యాంకు సాధించగా, శశి శ్రీనివాస్ ఆల్ ఇండియా 11 ర్యాంకు సాధించారు వీరిద్దరూ ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు పలమనేరు పట్టణంలోని ఈమాస్ హైస్కూల్లో చదివారు చిన్ననాటి నుండి ఇద్దరు చదువులో చురుకుగా ఉండేవారు మ్యాథ్స్ ఒలింపియాడ్ సైన్స్ ఒలింపియాడ్ లో మరియు కాంపిటీటివ్ పరీక్షల్లో అనేక గోల్డ్ మెడల్స్ సాధించారు.ఐ సి ఎస్ సి బోర్డు పదవ తరగతి పరీక్షల్లో రిషబ్ 97.5, శశి శ్రీనివాస్ 96.5 తో ఆల్ ఇండియా సెకండ్ థర్డ్ ర్యాంకులు సాధించారు ఇంటర్మీడియట్ గుంటూరు మాస్టర్ మైండ్స్ లో ఎం ఇ సి గ్రూప్ లో శశి శ్రీనివాస్97.5, రిషబ్96? తో స్టేట్ ర్యాంకులు సాధించారు.సి ఎ ఫౌండేషన్ లో రిషబ్ ఆల్ ఇండియా ఒకటి, శశి శ్రీనివాస్ ఆలిండియా రెండవ ర్యాంకు సాధించగాసీఎం ఎ ఫౌండేషన్ లో రిషబ్ ఆల్ ఇండియా ఒకటి, శశి శ్రీనివాస్ ఆలిండియా రెండవ ర్యాంకు సాధించారు సీఏ ఇంటర్లో రిషబ్ ఆల్ ఇండియా ఎనిమిదవ ర్యాంకు, శశి శ్రీనివాస్ ఆల్ ఇండియా పదవ ర్యాంకు మరియు సీఎంఏ ఇంటర్లో రిషబ్ ఆల్ ఇండియా ఒకటవ ర్యాంకు, శశి శ్రీనివాస్ ఆలిండియా మూడవ ర్యాంకు సాధించారు.సీఏ ఫైనల్ లో రిషబ్ ఆల్ ఇండియా ఒకటవ ర్యాంకు

శశి శ్రీనివాస్ 50వ ర్యాంకు సాధించారు సీఎంఏ ఫైనల్ లో రిషబ్ ఆల్ ఇండియా ఒకటవ ర్యాంకు, శశి శ్రీనివాస్ 11 ర్యాంకు సాధించారు.పార్లర్గా రెండు ప్రొఫెషనల్ కోర్సులు ఒకేసారి కంప్లీట్ చేయడం ఆల్ ఇండియా ర్యాంకులు సాధించడం పలమనేర్కే గర్వకారణం అని శ్రేయోభిలాషులు మిత్రులు ప్రశంసిస్తున్నారు

## మహిళా సమాఖ్య సభ్యులచే వెదురు సాగు..

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన..**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 11,** మన రాష్ట్రంలోని 5 జిల్లాల లో ( భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, అదిలాబాద్ మరియు ఆసిఫాబాద్ ) జిల్లాకు వెయ్యి మంది చొప్పున 5000 మంది మహిళా సమాఖ్య సభ్యులచే వెదురు సాగు ప్రయోగాత్మకంగా చేపట్టుటకు గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్ణయించడం జరిగిందని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రెండవ రోజు ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వెదురు సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని చుంచుపల్లి, ములకలపల్లి మరియు గుండాల మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద తీసుకోవడం జరిగిందని ఈ మండలాల్లోని 1000 మంది మహిళా సమాఖ్య సభ్యులను గుర్తించి వారికి వెదురు సాగు పై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వీరికి ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు సరఫరా మరియు నిర్వహణ కొరకు నిధులు సమకూర్చడం జరుగుతుంది ఆమె తెలిపారు. వెదురు మొక్కలు నాటిన తర్వాత నాలుగు సంవత్సరాలకు దిగుబడి ప్రారంభమవుతుందని, అప్పటి నుండి 80 సంవత్సరముల వరకు ప్రతి సంవత్సరం వెదురు దిగుబడి అమ్మడం ద్వారా రైతు ఆదాయం గడించవచ్చని తెలిపారు. ఇందుకు సంబంధించి సర్టిఫికెట్ మరియు మార్కెటింగ్ కు సంబంధించి సెర్ప్ మరియు ఇండస్ట్రీ సంస్థ సాంకేతిక సహకారం అందిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ నీలేష్, మూడు మండలాల డీపీఎంలు, ఏ పీ ఎం లు, సీసీలు, ఏపీవోలు, ఎఫ్ పి ఓ లు, బి ఓ డి లు, ఉద్యానవన శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ అధికారులు రమ్య, శ్రీకాంత్, సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## జాతీయస్థాయి కరాటే పోటీల్లో స్వర్ణం రజితం.


- సాధించిన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు.
- అభినందించిన స్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), ఫిబ్రవరి 11,** చుంచుపల్లి మండలంలో జాతీయస్థాయి కరాటే పోటీల్లో స్వర్ణం రజితం సాధించిన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు ధన్ బాద్ గ్రామ పంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు 7వ తరగతి చదువుతున్న అబ్దుల్ అయాన్ ఈనెల 9న సరూర్నగర్ ఇండోర్ స్టేడియం , ఎల్ బి నగర్, హైదరాబాదులో నిర్వహించిన ఫోర్త్ ఇంటర్నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో మాస్టర్ అబ్దుల్ అయాన్ కరాటే ఈవెంట్ లో రజిత పథకం సాధించాడు.3వ తరగతి చదువుతున్న సిహెచ్ .జైదీప్ ఈనెల 9న ఎం ఏ ఆర్ గార్డెన్స్, నర్సంపేట, వరంగల్ జిల్లా నేషనల్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో మాస్టర్ సిహెచ్ .జయదీప్ కరాటే ఈవెంట్ లో( 8 ఏజ్ గ్రూప్ ) స్వర్ణం సాధించాడు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ వీరిద్దరిని అభినందించారు అంతేకాకుండా రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు

## శాంతి భద్రత విషయంలో విఫలమైన తెలంగాణ ప్రభుత్వం

- స్వయంగా ముఖ్యమంత్రి వద్ద హెూమ్ శాఖ
- చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్ గారి పై దాడి సరైనది కాదు
- కేశంపేట బిజెపి సీనియర్ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి




**సి కె న్యూస్ షాద్ నగర్: ఫిబ్రవరి 11 :**చిలుకూరు బాలాజీ ఆలయంలో ప్రధానార్చకులు శ్రీ రంగరాజన్ గారిపై జరిగిన హత్యాయత్నాన్ని బిజెపి సీనియర్ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించడం జరిగింది. - నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలి. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు హెూంశాఖ తన దగ్గరే పెట్టుకుని శాంతి భద్రత విషయంలో పూర్తిగా విఫలం అయిందని అన్నారు..సనాత ధర్మం పై, హిందూ సమాజంపై దాడి జరుగుతుంది, శ్రీ రంగరాజన్ గారు చిలుకూరి బాలాజీ దేవస్థానం అభివృద్ధి చేస్తూ దేవాలయ మరియు ఇందు సాంప్రదాయ సంస్కృతులను కాపాడుతున్న వ్యక్తిపై జరిగిన సంఘటన క్షమించరాదని, నిందితులను కఠినంగా శిక్షించాలి అని అన్నారు

కార్యక్రమంలో తిరుపతి,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి ధరలు పెంచాల్సిందే..

- మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరపాలి..
- గిట్టుబాటు ధర కోసం మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి
- క్వింటాకు రూ.25వేల పైన చెల్లించాలని డిమాండ్
- 17న తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా
- సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు




**సి కె న్యూస్ ప్రతినిధి :**మిర్చి ధరల క్షీణతపై రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోందని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. తెగుళ్ల తీవ్రత, గణనీయంగా పెరిగిన పెట్టుబడుల నేపథ్యంలో క్వింటాకు కనీసం రూ.25వేలు చెల్లిస్తేనే రైతులకు కొంతమేరకైనా గిట్టుబాటు అవుతుందన్నారు. గతేడాది ఇదే సమయంలో క్వింటాల్ రూ.23వేలు ధర ఉందని గుర్తు చేశారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చొరవ చూపి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరపాలనిడిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులతో కలిసి నున్నా నాగేశ్వరరావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖమ్మం మార్కెట్‌కు సోమవారం ఒక్కరోజే లక్ష బస్తాలకు పైగా మిర్చి అమ్మకానికి వచ్చిందన్నారు. జెండా పాట రూ.14వేలకు పైగా పలికినా అధిక భాగం మిర్చిని క్వింటాల్ రూ.13వేలలోపు ధరకే కొనుగోలు చేశారని తెలిపారు. పంట తెగుళ్ల బారిన పడటంతో నాణ్యత లేదనే పేరుతో క్వింటా రూ.6-8వేలకే కొనుగోలు చేస్తున్నారని వివరించారు. పెట్టుబడులు కూడా పూడే పరిస్థితి లేక రైతులు ఆందోళన చెందుతున్నారని, జిల్లాలో ఇటీవల ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన బాణోత్ ధర్మా ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని మిర్చి సాగు చేస్తే 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని తెలిపారు. దానిని ఖమ్మం మార్కెట్‌లో రూ.11వేలకు విక్రయించాడని, ధర బాగా తగ్గిందనే మనోవ్యథతో చేను దగ్గరకు వెళ్లి గుండెపోటుతో మరణించాడని వివరించారు. అంతకుముందు కూసుమంచిలో ఓ రైతు, రఘునాథపాలెం మండలం రేగులచలకకు చెందిన మాధవరావు, కోటపాడు రైతు భూపతిరావు ఇలా ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. సీపీఐ(ఎం) బృందం మార్కెట్‌ను సందర్శించినప్పుడు రోజుండే ధర కన్నా రూ.వెయ్యి అదనంగా పెంచుతున్నారని తెలిపారు. ఆ తర్వాత మళ్లీ యథాస్థితేనని చెప్పారు.దీనిపై జిల్లాకు చెందిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులు నష్టపోకుండా చూడాలని, మద్దతు ధర చెల్లించాలని ఆదేశాలిచ్చినా ఉపయోగం లేదన్నారు

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ముందుకొచ్చి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేస్తే రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుందని, ప్రయివేటు వ్యాపారులు సైతం మంచి రేటు పెడతారని చెప్పారు. రైతులు తిరుగుబాటు చేస్తే తప్ప ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. గతంలో రైతులు ఆందోళనలతో మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా ఖమ్మం మార్కెట్లో మిర్చి కొనుగోళు జరిపిన సందర్భాలు ఉన్నాయన్నారు. సుగంధ ద్రవ్యాల జాబితాలో ఉన్న మిర్చి బోర్డు ప్రస్తుతం కేరళలో ఉందని, మద్దతు ధర కోసం దానిని ఏపీ, తెలంగాణ సరిహద్దులో ఉన్న ఖమ్మంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం నుంచి మిర్చి రైతులతో సమావేశాలు నిర్వహించి ఆందోళనలకు సమాయత్తం చేస్తామన్నారు. మిర్చి ధరలపై తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో ఈనెల 17న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలని, ఇప్పటికే వరికి అది కూడా సన్నాలకు మాత్రమే ఇస్తున్న బోనస్‌ను కూడా సకాలంలో చెల్లించాలని కోరారు. వరితో పాటు మిగిలిన ఆహార పంటలన్నింటికీ బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన లేని అధికారులు పట్టించుకోని నాయకులు

- కబ్జా కోరల్లో దేవాలయ భూమి ... చోద్యం చూస్తున్న అధికారులు !
- వెలి జర్లలో దేవాలయ భూముల దుర్వినియోగం... గ్రామస్తుల ఆవేదన
- ఆలయ భూముల్లో అక్రమ కట్టడాలు.. ప్రశ్నించని పాలకులు!
- కబ్జా కోరల్లో ఆలయ భూములు.. కొమ్ముకాస్తున్న అధికారులు.?



**సి కే న్యూస్ షాద్ నగర్ : ఫిబ్రవరి11:**షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ మండలం వెలిజర్ల గ్రామంలోని దేవాలయ భూములు అక్రమార్కుల చేతిలో అన్యాక్రాంతమవుతున్నాయి. కోట్లు విలువ చేసే భూమిని కబ్జా చేసేందుకు కొందరు యత్నిస్తుండగా, బాధ్యత వహించాల్సిన అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...వెలి జర్ల గ్రామానికి చెందిన దేవాదాయ శాఖ సర్వే నెంబర్ 39/19 నంబరులో ఉన్న 3 ఎకరాల 15 గుంటల ఆలయ భూమిలో కొంతభాగాన్ని ఆక్రమించి, కొందరు గోడ నిర్మించసాగారు. గ్రామస్థులు వెంటనే స్పందించి ఎండోమెంట్ శాఖ, ఫరూఖ్ నగర్ ఎమ్మార్వో అధికారులకు ఫిర్యాదు చేశారు. కానీ, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇంకా ఎన్ని రోజులు భూ సర్వే చేపట్టకుండా కాలయాపన చేస్తారంటూ అధికారులను ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికీ నిర్మాణ పనులు పూర్తిగా ఆగకపోవడంతో, అధికారులే కబ్జాదార్లకు సహకరిస్తున్నారా ? అనే పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల నిరసనతో కొన్ని గంటల పాటు పనులు ఆగినప్పటికీ, మరుసటి రోజు తిరిగి కొనసాగించినట్టు తెలుస్తోంది.దేవాలయ భూములను తక్షణమే రక్షించాలని,అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని ,కబ్జాదార్లపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించాల్సిన అధికారులే నిద్ర వ్యవస్థలో ఉంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి, ఈ అక్రమ కబ్జాలను అడ్డుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## అబోద్ధపు సోషల్ మీడియాను వాడుకొని టిఆర్ఎస్ పార్టీ వాళ్లు ఇష్టానుసారంగా మాట్లాడడం సబబు కాదు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 11.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని. స్థానిక ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి నివాసములో. మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో ప్రత్యక్ష పార్టీలు సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచ్చారం చేస్తున్నాయని, రాష్ట్రం ప్రభుత్వముపై అబద్ధాల ప్రచారం నిర్వహిస్తుందని, గత ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలన చేసి లక్షల అప్పులు చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది లో బిజెపి పార్టీ టిఆర్ఎస్ పార్టీ వాళ్లు తప్పుడు ప్రచారం సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, పది సంవత్సరాలు పరిపాల చేసిన వారు ఏం చేయలేని టిఆర్ఎస్ పార్టీ వాళ్లు ఒక సంవత్సరంలోనే అన్ని పనులు చేయాలని మా వెంట పడడం సమంజసం కాదుఅని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజల వద్దకు వెళ్లి మనం చేసే సంక్షేమ పనులను ప్రతి కుటుంబంలోని ఓటర్లకు వివరించాలని కోరినారు, ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలని వచ్చే స్థానిక ఎలక్షన్లలో, టిఆర్ఎస్ పార్టీని,బిజెపి పార్టీని, చిత్తుగా ఓడించి సరైన బుద్ధి చెప్పాలని, రాష్ట్రంలో అన్ని కులాలు అభివృద్ధి లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, మాట్లాడినారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య, మార్కెట్ చైర్మన్, మాజీ ఎంపీపీ, మండల నాయకులు తుమ్మల శ్రీనివాస బద్దం సంజీవరెడ్డి రేసు బుచ్చిరెడ్డి జక్క జంగారెడ్డి గరిస రవి కాసుల వెంకన్న చెరుకు శివయ్య గౌడ్ సహా దేవు పాలకూర్ల వెంకన్న రామిరెడ్డి పులి పలుపుల రాములు గౌడ్ పహిల్వాన్పురం మాజీ ఎంపీటీసీ రమేష్ పాశం స్వామి చిట్టేడి జనార్దన్ రెడ్డి వరుణ్ ప్రవీణ్ పలుసం సతీష్ గౌడ్ గంగాపురం సతీష్ గౌడ్ మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి

- మిర్చి రైతును ఆదుకోకుంటే ఆందోళన
- వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తే పతనం తప్పదు
- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మిర్చి ధరను స్థిరీకరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల ధరలను స్థిరీకరించకపోవడం వల్లే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మిర్చి ధరలు పతనమై రైతులు తీవ్ర ఆవేదనకు, ఆందోళనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు రోజు రోజుకు తగ్గుముఖం పడుతున్నాయని తద్వారా వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఆయన తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులు రైతు వద్ద ఉన్నప్పుడు ఒక ధర రైతు చేయి దాటగానే వ్యవసాయ ఉత్పత్తులకు ఎలా రెక్కలు వస్తున్నాయని హేమంతరావు ప్రశ్నించారు. రైతు వద్ద ఉన్నప్పుడు లేని ధర రైతు చేయి మారగానే ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. మిర్చి ధరకు సంబంధించి తక్షణం మిర్చి బోర్డును ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. రైతాంగాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని, రైతులను విస్మరిస్తే పతనం తప్పదని హేమంతరావు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్చి ధర కోసం త్వరలో ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని ఈ సందర్భంగా హేమంతరావు తెలిపారు.

## యువత అన్ని రంగంలో అభివృద్ధి చెందాలి-చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**ఫిబ్రవరి 11,( సీ కే న్యూస్) చేగుంట :**మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆక్సిజన్ జీమ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి , ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ యువత నేటి సమాజంలో ప్రభుత్వ ఉద్యోగాల తో పాటు ప్రైవేట్ రంగ సంస్థలు, స్వయం ఉపాధి రంగాలను ఎన్నుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్ జనరల్ సెక్రటరీ మొజామిల్ , యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్,కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్, సంద్రుగు శ్రీకాంత్,సాయికుమార్,బాస రాజు,సంద్రుగు రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## చేగువేరా భూపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువుల పంపిణీ...



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** స్థానిక ఖమ్మం నగరం 60వ డివిజన్ రావన్నపేట గ్రామములో ఈరోజు చేగువేరా భూపతి ఫౌండేషన్ (%జదీఖీ%) ఆధ్వర్యంలో వృద్ధాప్యంలో ఒంటరిగా ఉంటున్న నిరుపేదల కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులు %జదీఖీ% చైర్మన్ జి. చంద్రశేఖర్ (9704965443) పంపిణీ చేయడం జరిగినది. ఇలాంటి నిరుపేదలను ఇప్పటివరకు 654 కుటుంబాలకు సహాయం అందించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మనిషిని మనిషిగా ఏమి ఆశించకుండా నిస్వార్ధముగా ప్రేమించడమే %జదీఖీ% యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.. ఈ కార్యక్రమములో %జదీఖీ% సభ్యులు ఘంటా భీమయ్య, సప్పిడి నాని,కొండ సందీప్ మాచర్ల కొండలరావు, గంగాధరి రాధిక, బి హరిత శ్రీ, ఆ ఊరి స్థానికులు మరికంటి శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## సకల మానవాళి కోసమే దివ్య ఖురాన్



శాంతియుత ప్రపంచమే ఖురాన్ సందేశం
తల్లులే పిల్లల తొలి గురువులు
మొహమ్మద్ ప్రవక్త ( స ) అడుగుజాడలే స్ఫూర్తి దాయకం
అదృష్టవంతులే హాఫిజ్ లౌతారు
ప్రపంచ ప్రసిద్ధ ఇస్లామిక్ పండితులు పి యం . ముజమ్మిల్ సాహెబ్ రషాది వాల జాహి

**సికె న్యూస్ ప్రతినిధి మహబూబాబాద్ , ఫిబ్రవరి 11 :** కుల మత వర్గ విభేదాలు లేకుండా సకల మానవాళి కోసమే దివ్య ఖురాన్ ఆవిర్భవించిందని , శాంతియుత ప్రపంచమే ఖురాన్ ముఖ్యమైన సందేశమని ,

నేటి పిల్లలు రేపటి పౌరులు ఆ పిల్లలు మంచి పౌరులుగా ఎదగడం వెనుక మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైనదని , పిల్లల తొలి గురువులు తల్లులు మాత్రమేనని , ప్రపంచ రుగ్మతల నివారణకు చిట్ట చివరి ప్రవక్త మహమ్మద్ ( స ) అడుగుజాడలే స్ఫూర్తిదాయకమని ప్రపంచ ప్రసిద్ధ ఇస్లామిక్ పండితులు పి యం. ముజమ్మిల్ సాహెబ్ రషాది పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం మహబూబాబాద్ జిల్లా , తొర్రూరు రోడ్డు , బీసీ కాలనీలో గల మదర్సే ఇస్లామియా మిన్హాజుల్ ఊలుమ్ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమం

ముఫ్తీ అబ్దుల్ కరీం ఖాస్మీ పర్యవేక్షణ , సిరాజుల్ ఉ లుమ్మ్ వరంగల్ కరస్పాండెంట్ మౌలానా ఫసియుద్దిన్ ఖాసమి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన పి యం ముజా మ్మిల్ మాట్లాడుతూ దివ్య ఖురాన్ బోధనలు , శాంతి సందేశం కుల మత వర్గ విభేదాలకు అతీతంగా సకల మానవుల కోసం ఉద్దేశించబడిందని , దీనిని ప్రచారం , వ్యాప్తి చేయడం ముస్లింల కర్తవ్యం అన్నారు. మన దేశంలో మదరసాలు ఈ విషయం లో పోషిస్తున్న పాత్ర ప్రశంసా నియం, ఎంతో అదృష్ట వంతులే హాఫిజ్ లు రూపొందించ బడుతారని తెలిపారు. దేశంలో , ప్రపంచంలో శాంతి, సామ రస్య వాతా వరణం స్థాపనకు, ప్రపంచ రుగ్మతల నివారణకు ఖురాన్ సందేశాలతో పాటు మానవాళి ఆఖరి ప్రవక్త మహమ్మద్ ( స ) అడుగుజాడలే మనకు స్ఫూర్తిదాయకమన్నారు. నేటి పిల్లలు రేపటి పౌరులుగా మారడం సహజమైన ప్రక్రియ కాగా ఆ పిల్లలు మంచి పౌరులుగా ఎదగడానికి మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైనది అని పేర్కొన్నారు. ఎందుకంటే పిల్లల తొలి గురువులు తల్లులే అని వివరించారు. ఒక పురుషుడు చదువుకుంటే ఆ కుటుంబం అదే స్త్రీ చదువుకుంటే ఆ సమాజం ప్రభావితమవుతుందన్నారు. స్త్రీలు తమ ఒడులను పాఠశాలలుగా మార్చుకొని పిల్లలకు చిన్నప్పటినుండే ఇస్లామిక్ చదువులు, సంస్కృతి, సాంప్రదాయాలు నేర్పాలని, దివ్య ఖురాన్ పఠనం, మహమ్మద్ ప్రవక్త (స) స్ఫూర్తిదాయక జీవిత చరిత్రను చదువుకునేందుకు అలవాటు చేయాలని సూచించారు. దేశంలో మదర్సాలు చేస్తున్న సేవ సాటి లేనిదని, శాంతి సామరస్యం సౌభాగ్యం కోసం పాటుపడుతున్న మదర్సాల పాత్ర ఎంతో ప్రశంసనీయమన్నారు. తల్లులు , మదర్సాలు చేస్తున్న ఈ కృషి శాంతియుత సమాజం ఏర్పడటానికి దోహదపడుతుందన్నారు. సిరాజుల్ ఉలుమ్ కరస్పాండెంట్ మౌలానా ఫసియుద్దీన్ ఖాస్మీ మాట్లాడుతూ తల్లితండ్రులు తమ పిల్లలు డాక్టర్లుగా ఇంజనీర్లుగా మారినప్పుడు వ్యక్తం చేసే సంతోషం కన్నా తమ పిల్లలు హాఫీజ్ లు గా మారినప్పుడు వ్యక్తం చేసే సంతోషం ఎంతో గొప్పది అన్నారు. కాగా , దశాబ్దాల కిందట మహబూబాబాద్ లో ప్రారంభించిన ఈ మదర్సా మహబూబాబాద్ జిల్లా వాసులకే కాకుండా వరంగల్ జిల్లా వాసులకు కూడా చదువులు చెప్పిందని, మదర్సా మిన్ హజ్ ఉలు మ్మ్ వ్యవస్థాపకులు, కరస్పాండెంట్ మౌలానా మహమ్మద్ అబ్దుల్ లతీఫ్ రషిది ఖాస్మి అనారోగ్యాన్ని పురస్కరించుకొని ఈ సందర్భంగా పీఎం ముజమిల్, ఫసియుద్దిన్ లు ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ఆయన ఆరోగ్యం మెరుగుపడాలని ఆకాంక్షించారు. తొలుత దివ్య ఖురాన్ పఠనంతో ప్రారంభం కాగా ఖురాన్ కంఠస్థం చేసిన విద్యార్థులైనా హాఫిజ్ లకు ఆఖరి పాఠాన్ని మౌలానా ఫసియుద్దిన్ చెప్పగా పలువురు హాఫీజు లకు పూలమాలలతో , మెమొంట్లతో , శాలువలతో సత్కరిస్తూ బహుమతులను అందజేశారు. నగదు బహుమతులు కూడా పంపిణీ చేశారు. జమియత్ ఉ లేమా ఎ హింద్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉపాధ్యక్షులు మౌలానా కలీం ముద్దీన్ సాహెబ్ , మౌలానా అతికుర్ రహమాన్ , అబ్దుల్లా శాస్త్రి లు ప్రసంగించగా కార్యక్రమంలో ఆవామే ఎ హింద్ వెల్ఫేర్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫిజ్ మహమ్మద్ జవ్వాద్ ఆహ్మద్ , ఎన్ఆర్ఐ హాఫిజ్ అబ్దుల్ మన్నాన్, ముఫ్తీ గౌస్ ( నర్సంపేట ) , మౌలానా అబ్దుల్ అజీమ్ ఖాస్మి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్..



**సీకె న్యూస్ ప్రతినిధి:**హైదరాబాద్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసం నందు ఖమ్మం నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని నాయకులకు దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి,మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే మదనలాల్, నగర అధ్యక్షుడు నాగరాజు,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, కూరాకుల నాగభూషణం,%=జీజ% కృష్ణ, బీరెడ్డి నాగచంద్రారెడ్డి, డీప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, బచ్చు విజయ్ కుమార్,మండల అధ్యక్షుడు వీరు నాయక్, కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గణిత శాస్త్రం, ఇంగ్లీష్ సబ్జెక్టులలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 11,** గిరిజన విద్యార్థిని విద్యార్థులకు గణిత శాస్త్రం మరియు ఇంగ్లీష్ సబ్జెక్టులలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని వారికి సులభ పద్ధతిలో అర్థమయ్యేలా సంబంధిత లెక్కలకు సంబంధించిన సూత్రాలతో పాటు ఇంగ్లీష్ కూడా అర్థమయ్యే రీతిలో బోధిస్తే పాఠ్యాంశాలు విద్యార్థినిలు సులభంగా అవగతం చేసుకుంటారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

మంగళవారం చర్ల మండలంలోని పెద్ద మీడిసి లేరు గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలను మరియు తరగతి గదులను, పాఠశాలలోని డైనింగ్ హాల్, డార్మెటరీ, వంటశాలను తనిఖీ చేశారు. అనంతరం ఆరవ తరగతి మరియు ఏడవ తరగతి విద్యార్థినిలతో కలిసి వేదిక్ గణితం నకు సంబంధించిన బోధన తీరును తరగతి గదిలో విద్యార్థినులతో కూర్చొని ఆయన పరిశీలించారు. ఉపాధ్యాయురాలు బోధించిన అంశాన్ని పిల్లల చేత రాయించి దానిలోని సారాంశాన్ని విద్యార్థినిల చేత అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు గణిత శాస్త్రం బోధించేటప్పుడు వారికి సులభమైన పద్ధతిలో అర్థమయ్యే రీతిలో సూత్రాలలోని సారాంశాలను తెలియజేయడాని కే వేదిక్ మ్యాథ్స్ ప్రవేశపెట్టడం జరిగిందని,



ముఖ్యంగా టేబుల్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గణిత శాస్త్రం అంటే పిల్లలు భయ పడకూడదని, బేసిక్స్ పై ఏ పిల్లలైతే వెనుకబడి ఉన్నారో వారికి ఈ యొక్క వేదిక గణితం ద్వారా భయాన్ని పోగొట్టాలని అన్నారు. విద్యార్థినిలు తప్పనిసరిగా గణితము ఇంగ్లీష్ పదాలు అర్థం చేసుకోవడమే కాక చదవాలి రాయగలగాలని అన్నారు. ప్రతిదీ పాఠశాలల్లోనే పిల్లలు అర్థం చేసుకొని నోట్ బుక్ లో రాసుకునే విధంగా చూడాలని కఠినమైన పదాలు ఏమైనా ఉంటే దానికి సంబంధించింది హోంవర్క్ ద్వారా పిల్లలు చేత రాయించుకొని చూడాలని, ఏమాత్రం పొరపాటుగా రాసిన దానికి సంబంధించిన విషయాలు వెంటనే పిల్లలకు తెలియజేయాలని అన్నారు. విద్యార్థినిలు వేదిక్ మ్యాథ్స్ సంబంధించిన ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలను శ్రద్ధగా విని అర్థం కాకపోతే మరలా అడిగి తెలుసుకుని గణితం, ఇంగ్లీష్ సబ్జెక్టులపై సందేహాలను నివృత్తి చేసుకొని పూర్తిస్థాయిలో అర్థం చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల వార్డెన్ ఈశ్వర్, ఉపాధ్యాయులు మురళీకృష్ణ, ఎం చంద్రకళ మరియు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పుడు మన షాద్ నగర్ లోనే నాడి వైద్యం

- డాక్టర్" సిహెచ్" మారుతీ గారి ఆధ్వర్యంలో
- ఎలాంటి కన్సల్టేన్సీ ఫీజు లేకుండా ఫ్రీగా



**సి కె న్యూస్ :**షాద్ నగర్ పట్టణంలో ప్రముఖ ఆయుర్వేద నిపుణులు మరియు ఎలక్ట్రో నాడి వైద్య నిపుణులు సిహెచ్" మారితి గారు

ఇప్పుడు ప్రతి రోజు అందరికీ అందుబాటులో ఉంటారు, ఫీజు లేకుండా, తక్కువధరలకే మందులు, ప్రతి ఒక్కరికి అనుకూలంగా ఇవ్వడం జరుగుతుంది.(నాడి వైద్యం " సిహెచ్ " మారుతి 8519862829 )

డాక్టర్ గారిని సంప్రదించవలసిన వారు నాడి వైద్యం హాస్పిటల్ రిజిస్టర్ ఆఫీస్ వెనుక కాకతీయ స్కూల్ దగ్గర భాగ్యనగర్ కాలనీ షాద్ నగర్

# బేటీ పడావో బేటీ బచావో 10వదిశాబ్ది ఉత్సవాలు

**అంగన్వాడీ టీచర్ ఆధ్వర్యంలో.**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 11.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు అంగన్వాడి ఆధ్వర్యంలో

జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ అద్వర్యములో రామనాపేట్ ప్రాజెక్ట్, వర్కట్పెల్లి సెక్టార్ ప్రొద్దుటూరు అంగన్‌వాడీ కేంద్రం లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారు బేటీ బచావో బేటీ పఢావో ధశాబ్ధి ఉత్సవాల బాగంగా



జిల్లా మహిళ సాధికారత బృందం మహిళలు కు అవఘహన కల్పిస్తు తమ పిల్లల పాట్ల శ్రద్ధా వహేస్తు లింగ వివక్షత లేకుండ చూడాలని మరియు మహిళలు అన్నీ రంగాలలో ముందస్తు ఉండలని చెపాడం జరిగింది. గర్భాస్థ శిశులింగ నిర్ధారణ నిషేద చట్టం గురించి చేపడం జరిగింది. మరియు అత్యవాససారమైనా సమయంలో ఉపయోగ పడే టోల్ ఫ్రీ నంబర్ 181 మహిళల కు, 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్. ఫోన్ చేయాలని అవగాహన కార్యక్రమం వివరించినారు.

ఈ కార్యక్రమములో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ కె.హర్ష, జెండర్ స్పెషలిస్టు నికిత, అంగన్‌వాడీ టీచర్ సునీత మరియు మహిళలు గ్రామంలోని ఆడపడుచులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగిని రజిని ఔదార్యం...



**తన తల్లి సరోజినీ జ్ఞాపకార్థం శ్రీ విద్యాభ్యాస పాఠశాలకు 50 కేజీల బియ్యం పంపిణీ,**

**విద్యార్థులకు సహపంక్తి భోజనాలు, స్వీట్స్ అందజేత.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 11,**సింగరేణి కాలరీస్ సత్తుపల్లి జె.వి.ఆర్ (జలగం వెంగళరావు) ఓసి గనిలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న దాసరి రజని తన మాతృమూర్తి సరోజిని జ్ఞాపకార్థం స్థానిక సంతోష్ నగర్ లోని శ్రీ విద్యాభ్యాస (బాల వెలుగు) పాఠశాలకు 50 కేజీల బియ్యాన్ని, విద్యార్థిని విద్యార్థులకు సహపంక్తి భోజనాలు, స్వీట్స్ అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన సింగరేణి సేవా సమితి సభ్యులు నా సర్ పాషా మాట్లాడుతూ ఎంతోమంది తమ కన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్న ఈ రోజుల్లో చనిపోయిన తన తల్లి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆమె సంవత్సరికం రోజున విద్యార్థుల చదువుకు సహకారం అందించాలని రజని సంకల్పాన్ని ఆయన అభినందించారు, దాతల ప్రోత్సాహంతో విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహకులు బి జగన్ మోహన్ రెడ్డి, పి కిరణ్, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది వై సుహాసిని దేవి, సోడి స్వాతి, కొమరం చంద్రకళ వి రాధ, చీమల సుజాత తదితరులు పాల్గొన్నారు

# కర్ణంపల్లి షిరిడి సాయిబాబా వార్షికోత్సవంలో

**దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**





**చేగుంట ఫిబ్రవరి 11, ( సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల పరిధిలోని కర్నాల్ పల్లి గ్రామంలో ఉన్న షిరిడి సాయిబాబా ఆలయనీ

వేడుకల్లో పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డీ,వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిర్వాహకుడు రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో , గణపతి పూజ, స్వస్తి వాచనం, అఖండ దీపారాధన, అగ్ని ప్రతిష్ట, మహా లింగార్చన , మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేశారు , ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు, శ్రీనివాస్, మండల్ జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, గ్రామ అధ్యక్షులు లింగం,మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్, సంద్రుగు శ్రీకాంత్, సాయికుమార్ గౌడ్,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సివిల్స్ అభ్యర్థులకు మాక్ ఇంటర్వ్యూలు.

**సింగరేణి భవన్ లో నిర్వహించిన సీనియర్ అధికారులు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 11,**ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ మౌఖిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పర్యవేక్షణలో మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ ప్రిలిమినరీ పాసైన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం, మెయిన్స్ లోనూ విజయం సాధించిన వారికి మరో లక్ష రూపాయల ప్రోత్సాహాన్ని అందించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగానే ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూల ను నిర్వహించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశంలో సీనియర్ అధికారుల నేతృత్వంలో నమూనా మౌఖిక పరీక్షలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు గత 15 రోజుల నుంచి ఆన్లైన్ పద్ధతిలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు. వీటిల్లో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, కామారెడ్డి ఎస్పీ సింధూ శర్మ ప్యానెల్ సభ్యులుగా వ్యవహరించారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, తెలంగాణ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్యానెల్ లో మాక్ ఇంటర్వ్యూలు జరిగాయి. ప్యానెల్ సభ్యులు ఒక్కొక్క అభ్యర్థిని వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం తుది ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలి ? అన్న అంశంపై పలు కీలకమైన సూచనలు చేశారు. ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని, సందేహాలను నివృత్తి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు రానున్న రోజుల్లో మరిన్ని మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా మాక్ ఇంటర్వ్యూల్లో పాల్గొన్న అభ్యర్థులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రోత్సహించడం కోసం రెండు విడతలుగా ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఇప్పుడు మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించడం, అలాగే తెలంగాణ భవన్ లో ఉండటానికి ఏర్పాట్లు చేయడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# గొంగిడి త్రిషను ఆదర్శంగా తీసుకుని క్రికెట్ రంగంలో రాణించాలి..

**3 జిల్లాల ఫ్రెండ్లీ బాలికల క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన %ఙూణూ%. సునీల్ రెడ్డి..**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం ఫిబ్రవరి 11:**ప్రతి ఒక్క క్రికెట్ క్రీడాకారిణి భారత క్రికెట్ ప్లేయర్ గొంగిడి త్రిషను ఆదర్శంగా తీసుకొని క్రికెట్ రంగంలో ముందుకు సాగుతూ తమ లక్ష్యాలను చేరుకోవాలని ఖమ్మం జిల్లా యువజన క్రీడల అధికారి (%ఙూణూ%) సునీల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట 3 జిల్లాల అండర్ 14 బాలికల విభాగ క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడల ప్రావిణ్యతను క్రీడలలో గల మెళకువలను సూచించి మాట్లాడారు.. ప్రతి విద్యార్థికి విద్య ఎంతో అవసరమని ఆ విద్యతోపాటు క్రీడలు కూడా తప్పనిసరిగా మారాయని ఆయన అన్నారు. క్రీడలు శరీర సౌష్టవంతో పాటు ఆరోగ్యాన్ని అందిస్తూనే.. భవిష్యత్తులో సర్కారీ కొలువులు కొట్టట్టేందుకు స్పోర్ట్స్ ధృవపత్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యతో పాటు వారికి నచ్చిన, ఆసక్తిగల క్రీడా రంగ%శీ%లో రాణించే విధంగా తల్లిదండ్రుల కృషి ఉండాలని ఆయన సూచించారు.


ఈ పెండ్లి క్రికెట్ టోర్నమెంట్ లో ఖమ్మం జిల్లా క్రీడాకారిణి యమున 95 పరుగులు సాధించి టోర్నమెంట్ కి ఆకర్షణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కోచ్ లు మహమ్మద్ మతీన్, గౌస్, ఉపేందర్, సీనియర్ ఉమెన్ క్రికెటర్ పద్మ, శివ క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్లో ఖమ్మం సీనియర్ కరాటే మాస్టర్ వేణు మరియు కుమారుడు అభిషేక్ విజయం



**సికె న్యూస్ ప్రతినిధి ,ఖమ్మం :** ఫిబ్రవరి 9 న హైదరాబాద్ లోని ఎల్బీ నగర్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో 4%ష్ట్ర% ఇంటర్నేషనల్ ఓపెన్ టూ ఆల్ స్టైల్స్ కరాటే %ౚ% కుంగ్ ఫు ఛాంపియన్షిప్ - 2025 అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్ న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్టియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది . ఈ టోర్నమెంట్ను 'న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్' వ్యవస్థాపకుడు మరియు అధ్యక్షుడు పీవీ శ్రీ రాములు నిర్వహించారు . నేపాల్ , భూటాన్ , శ్రీలంకతో పాటు తమిళనాడు , మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల నుండి 3000 మంది విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు . ఈ టోర్నమెంట్లో ఖమ్మం జిల్లా సీనియర్ కరాటే మాస్టర్ కరాటే వేణు ఘన విజయం సాధించారు . మరియు తన కుమారుడు మోదుగు అభిషేక్ ఈ కరాటే టోర్నమెంట్ లో పాల్గొని బంగారు పతకం గెలుచుకున్నారు . మీ విజయాలు ఖమ్మం జిల్లాకి గర్వకారణం అని పలువురు కొనియాడారు. కరాటే మాస్టర్ కరాటే వేణు సీనియర్ బ్లాక్ బెల్ట్ కుమిటే విభాగంలో ప్రథమ బహుమతి గోల్డ్ సర్టిఫికెట్ , ఛాంపియన్షిప్ - 2025 ను దక్కించుకుని సినీ నటు భానుచందర్ తదితరు చేదు మీదుగా అందుకున్నారు .

# ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను ఉపాధ్యాయులు ఉపయోగించాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 11,**

భద్రాచలం మండల విద్యాధికారిని టి రమ. భద్రాచలం బూర్గంపాడు మండలాలకు చెందిన గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం పై శిక్షణ కార్యక్రమం స్థానిక కేజీబీవీ పాఠశాలలో నిర్వహించారు. భద్రాచలం మండల విద్యాశాఖ అధికారిణి తోటమల్ల రమ ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు నేర్చుకుని వాటి సహాయంతో విద్యార్థులకు ఆశక్తికరంగా విద్యాబోధన చేస్తూ మంచి విద్యా ఫలాలను సాధించాలని ఆమె కోరారు. తక్కువ సామర్థ్యాలతో విద్యలో వెనుకబడిన పిల్లలకు సహాయపడటం లో ఈ డిజిటల్ విద్యా బోధనను ప్రత్యేకంగా ఉపయోగించాలని అన్నారు ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా సాంకేతిక మెల కువలు నేర్చుకుని బోధనా సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని తెలియజేశారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి లీల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ నాగరాజు గారు మండల స్థాయి సోషల్ రిసోర్స్ పర్సన్స్ ఎం సత్యనారాయణ, సుధాకర్ రావు, గణితం రిసోర్స్ పర్సన్సా బి భాస్కరరావు , భౌతికశాస్త్ర రీసెర్చ్ పర్సన్స్ గా డి ఏ రామకృష్ణ కే రవీంద్రమ్మ , జీవశాస్త్ర రిసోర్స్ పర్సన్స్ గా కె బాలేందర్ జివి రాంప్రసాద్ లు పాల్గొని ఈ శిక్షణను అందించారు.

## పాత పాల్వంచ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం.

పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 11,** పాత పాల్వంచలోని అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 10 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు జరగనున్నాయి. రెండవరోజు మంగళవారం దేవాలయం ప్రధాన పూజారి కందాల సింహాద్రి ఆనందకు మారాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశము, మండపారాధన, గరుడ వాహనము, ధ్వజారోహణము, గరుడ ముద్దా, అగ్ని ప్రతిష్ట, భోగానివేదన, మహిళలు పసుపు కొట్టుట వంటి పూజలు చేశారు.

ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు.

ఈ కార్యక్రమాల్లో పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, నిర్వాహకులు కిలారి సుజాత, కోండం వెంకన్న, గంగుల చంద్రశేఖర్, ముళ్ళపూడి శ్రీకాంత్, విజయలక్ష్మి, సీతక్క, రాఘవమ్మ, లక్ష్మి, భవాని, జ్యోతి, సత్యవతి, మంగవేణి, జాహ్నవి, కృష్ణవేణి, కమల, రత్నమ్మ, సునీల్, జయ, వనమా రత్నం, మౌనిక, రామ, చంద్రకళ, రమాదేవి, కీర్తి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కుల గణనా చరిత్రాత్మకం

- బీసీలు రాజకీయంగా ఎదగడానికి మంచి అవకాశం .
- పైల్వాన్ పురం మాజీ ఎంపీటీసీ రమేష్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 11.** మీడియాతో మాట్లాడుతూ,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కులగణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని.

ప్రజలకు సంక్షేమ అభివృద్ధి సామాజిక న్యాయం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తూ దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడినారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రానున్న బీసీ లంత రాజకీయంగా ఎదగడానికి అవకాశం లభిస్తుందని, రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తూ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ బీసీలంతా రుణపడి ఉంటామని మాట్లాడినారు .

## అనాధ శరణాలయంను సజావుగ నడపండి.

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 11,** బూడిదగడ్డ కొత్తగూడెంలో ఉన్న శ్రీ స్నేహలత సంధ్యలత పిల్లల ఆశ్రమాన్ని మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వహకుడు కొమరయ్య ను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వలన తల్లిదండ్రులను కోల్పోయి మరియు పిల్లల సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన పిల్లలకు సంరక్షణ, విద్య, ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. న్యాయమూర్తి అనాధ శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అనాధ శరణాలయం ను సజావుగా నిర్వహించాలని అన్నారు. అనంతరం రైటర్ బస్తిలో శ్రీ సత్య సాయి అనాధ వృద్ధాశ్రమమున సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, న్యాయవాది మెందు రాజమల్లు పాల్గొన్నారు.

## బొట్టా అప్పారావు నాయుడు జ్ఞాపకార్థం వృద్ధులకు నిరుపేదలకు అన్నదానం




**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 11 :** కేఆర్ఎం కాలనీకి చెందిన బొట్టా వంశస్తులు బొట్టా అప్పారావు నాయుడు.. జ్ఞాపకార్థం వృద్ధులకు నిరుపేదలకు అన్నదానం, బిస్కట్స్ డ్రింక్స్ పంపిణీ చేశారు. సమాజ సేవకుడు పంపానం ఆనంద్ ఆధ్వర్యంలో విశాఖపట్నం రెడ్ క్రాస్ సొసైటీ నిరాశ్రయుల వసతి గృహం నందు నిరుపేదలకు... వృద్ధులకు, అనాధలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బొట్టా అప్పారావు నాయుడు భార్య మల్లమ్మ.. పెద్ద కుమార్తె మంగలక్ష్మి చిన కుమార్తె అల్లు లక్ష్మీ, అల్లుడు వెంకట రమణ, కుమారుడు, బొట్టా సన్యాసిరావు. మంగా, శ్యామల, లక్ష్మీదేవి, జాను, మనుమరాల్లూ, లీలారాణి, అనుషా సొసైటీ నిర్వాహకులు మురళి పాల్గొన్నారు.

# విద్యార్థులు పోటీ పరీక్ష ల్లో తమ ప్రతిభను చాటాలి

- విద్యార్థులు పరీక్షల ద్వారా మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలి.
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు దుర్గరాశి వెంకన్న
- వాసిరెడ్డి మురళి
- ముస్లిం మైనారిటీ నాయకులు ఎం డి,రజాక్

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 11,** విద్యార్థులు పోటీ పరీక్షల్లో తమ ప్రతిభని చాటాలని వారిలో ఉన్న సృజనాత్మకత ను వెలికితీసేందుకు, ప్రతిభా పరీక్షలు ఉపయోగపడతాయని, విద్యార్థులు ప్రతిభా పరీక్షలు ద్వారా మానసిక ధైర్యాన్ని పెంచుకుని ఒత్తిడిని తగ్గించుకోవాలని దుర్గరాసి వెంకన్న, వాసిరెడ్డి మురళి, మైనారిటీ నాయకులు రజాక్, పిలుపునిచ్చారు. భద్రాది కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి టాలెంట్ టెస్ట్ పేపర్ ఆవిష్కరణ , దుర్గరాసి వెంకన్న, వాసిరెడ్డి మురళి, రజాక్, ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శెట్టి రాహుల్, దస్రు, గోవింద్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఖయ్యూం, లతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా,అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దుర్గరాసి వెంకన్న, వాసిరెడ్డి మురళి, రజాక్, మాట్లాడుతూ దేశం లో మొట్ట మొదటి విద్యార్థి సంఘం, స్వాతంత్ర పోరాటంలో భరతమాత విముక్తి కోసం బ్రిటిష్ వారిపై అలుపెరుగని పోరాటం చేసి భారత దేశ స్వతంత్రంలో ప్రముఖ పాత్ర పోషించి, ఎందరినో అత్యున్నత మేధావులుగా తీర్చిదిద్దిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కార మైద్వేయంగా ఏఐఎస్ఎఫ్ పనిచేస్తుందని అన్నారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు




ఏఐఎస్ఎఫ్ చేస్తున్న కృషిని అందరు అభినందించాలని,జిల్లా వ్యాప్తంగా ఉన్న పదవ తరగతి విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ టేలెంట్ టెస్టులో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాహుల్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఖయ్యూం మాట్లాడుతూ

ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందని యమన్నారు. ఉద్యమాల తో పాటు విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు పెట్టడంతో వారిలో ఉన్న సృజనాత్మకతను పరీక్షల పైన వారికున్న భయాన్ని పోగొట్టేందుకే జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ ను విద్యార్థులు ఉపయోగించు కోవాలన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ పదో తరగతి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పేపర్ను రూపొందించామని ఆయన తెలిపారు. వారి సిలబస్ నుండే 100 మార్కులకు ఆల్ఫాబెట్ రూపంలో అన్ని సబ్జెక్టులు ఈ ప్రశ్న పత్రంలో ఉంటాయని విద్యార్థులకు చాలా ముఖ్యమైనటువంటి ప్రశ్నలను మాత్రమే ఈ పరీక్ష పత్రాల్లో ఇస్తామని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అయన కోరారు..ఈ కార్యక్రమంలో, శ్రీను, అజిత్, రసూల్, వినయ్, నాగరాజు, షాహిద్,రణధీర్, శివ, హేమంత్, తదితరులు పాల్గొన్నారు...

## అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠాను అరెస్టు చేసిన విశాఖ నగర పోలీసులు




**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 11** : డీసీపీ -2 (ఎల్%ఊ% ఓ) డి. మేరీ ప్రశాంతి, ఐ.పీ.ఎస్.,ఈ రోజు నిర్వహించిన మీడియా సమావేశంలో గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో గల వుడా కాలనీ లో ఒక ఇంటిలో అక్రమంగా గంజాయి నిల్వచేసి, రవాణా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ మరియు గాజువాక పోలీసు వారు సముక్తంగా తనిఖీలు నిర్వహించగా, 94 పాకెట్స్ లలో 184 కేజీల గంజాయిని గుర్తించి, ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 184 కేజీల గంజాయి మరియు ఒక కారు స్వాధీనం చేసుకున్నామని తెలియజేశారు. డా. శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్, కమిషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మెజిస్ట్రేట్ గాజువాక మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులను అభినందించారు.

## మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా అరికట్టడంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి.

ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి.




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 11,** మంగళవారం సాయంత్రం ఇల్లందు కోర్ట్ ఏరియా నందు గల ఎస్టీ గిరిజన వసతి గృహం నందు న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కీర్తిచేంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వాటి వలన కలిగే దుష్ఫలితాలు మరియు అక్రమ రవాణా అరికట్టడంపై చిన్న వయస్సు నుండి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలు వినియోగం వల్ల ఏర్పడుతున్న దుష్ఫలితాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించినారు, ముఖ్యంగా అక్రమ రవాణా విద్యార్థులు తెలిసిన వ్యక్తుల ద్వారా గాని మరియు తెలియని వ్యక్తుల ద్వారా గాని వారికి తెలియకుండానే అక్రమ రవాణాకు బాధ్యులు అయ్యే అవకాశం ఉంది అని తెలిపినారు. అందుకే విద్యార్థినులు మీకు తెలియకుండా అపరిచిత వ్యక్తులు ఇచ్చే వస్తువులని, పదార్థాలను అందులో ఏమి వస్తువులు ఉన్నాయి అని తెలుసుకొని ఇవ్వడం వల్ల మత్తు పదార్థాల బారిన పడకుండా ఉంటారని బారిన పడకుండా చూసుకునే బాధ్యత మీదే అని ఈ సందర్భంగా తెలియజేసినారు, అనంతరం వసతి గృహ వంటశాలను పరిశీలించినారు, ఈ యొక్క కార్యక్రమంలో జడ్జి గారితో పాటు ఇల్లెందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి కె. ఉమా మహేశ్వరరావు , జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్, న్యాయవాది మోదుగు వీరేంద్రబాబు, వార్డెన్ భరత్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## "చిలుకూరి బాలాజీ ఆలయ అర్చకుడి పై దాడిని తీవ్రంగా ఖండించిన ఐ. ఎన్. ఎన్. హెచ్. ఆర్. ఎఫ్"



**3సి కె న్యూస్ ప్రతినిధి:** హైదరాబాదులోని చిలుకూరి బాలాజీ ఆలయ అర్చకుడి పై దాడి హేయమైన చర్య అని నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ సీనియర్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. మంగళవారం దాడి చేసిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ సమాజంలో మతం పేరిట జరిగే ఘర్షణలు మానవ మనుగడకు చాలా ప్రమాదమని, మానవత్వానికి మించిన మతం లేదన్నారు వారు మీడియాకు ఇచ్చిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయ అర్చకుడి పై అకారణంగా దాడి చేసిన వారిని పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ సీనియర్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను కాలరాసే హక్కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ ఆలయ పూజారిపై 22 మంది దుండగులు వెళ్లి దాడి చేయడం దారుణమని విమర్శించారు.

ఈ మధ్యకాలంలో చర్చిల్లోకి, మసీదుల్లోకి, ఆలయాల్లోకి వెళ్లి దాడులు చేసే కల్చర్ పెరిగిపోయిందన్నారు.

రంగరాజన్‌పై దాడి చేయడం దారుణమని మండిపడ్డారు. నిందితులపై నాన్-బెయిలబుల్ వారెంట్స్ జారీ చేసి, జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు మతోన్మాదంతో పెట్రేగిపోతూ మానవ సమాజంలో అలజడులను సృష్టిస్తున్న వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు చేపట్టినప్పుడే ఇలాంటి దాడులు జరగకుండా ఉంటాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో క్రైస్తవులను ఊచకోత కోస్తామని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలను సుమోటోగా తీసుకొని ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## జేఈఈ మెయిన్స్ లో సత్తా చాటిన లిటిల్ ఫ్లవర్స్ బాలికలు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 11,** ఎన్.టి.ఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాల బాలికలు సత్తా చాటి ఉత్తమ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ఐఐటీలో ప్రవేశం కోసం జేఈఈ మెయిన్స్లో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని కొవ్వూరి జాహ్నవి 90.90. పర్సంటేజ్ సాధించగా మరో విద్యార్థిని మహమ్మద్ సాన తపసిం 87.01 పర్సంటేజ్ తో ఉత్తమ ర్యాంకులు కైవసం చేసుకుని ఐఐటీ సీట్లు సాధించేందుకు మార్గం సుగమం చేసుకున్నారు.

జేఈఈ మెయిన్స్ లో చక్కని మార్కులు సాధించిన ఈ విద్యార్థినిలను మంగళవారం కళాశాలలో ఆవరణలో జరిగిన అభినందన సభలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్ బాబు, డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ మాగంటి రమేష్ బాబులు మాట్లాడుతూ .ప్రతి ఏటా ఇంటర్ ఫలితాల్లో తమ లిటిల్ ఫ్లవర్స్ బాల బాలికలు తమ అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయి ర్యాంకులు కైవసం చేసుకుంటున్నారని, అన్నారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు విజయం పరంపర కొనసాగిస్తూ ఈ సంవత్సరం కూడా జేఈఈ మెయిన్స్ లో దేశస్థాయిలోనే ఉత్తమ మార్కులు కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు.

ఇందుకు తర్ఫీదునిచ్చిన అధ్యాపక బృందాన్ని వారు ప్రత్యేకంగా ప్రశంసించారు. భవిష్యత్తులో జరిగే అడ్వాన్స్ ఎంసెట్ పోటీ పరీక్షలలో కూడా ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు ఇప్పటినుండే ప్రణాళికబద్ధంగా విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల మ్యాథ్స్ అధ్యాపకులు బషీరు తదితరులు పాల్గొన్నారు

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# ఇక దేశంలో బీజేపీయేనా

దేశంలో ఇక వేరే పార్టీలు పోటీ చేయడం అనవసరం. ఎందుకంటే.. మోదీ దెబ్బకు దేశమంతా కమలం పార్టీనే అధికారంలోకి వస్తుంది. ఎందుకు వస్తుంది? ఎలా వస్తుంది? అన్నది పక్కన పెడితే ఇక ఏ ఎన్నికలు జరిగాన మోదీ ముందు ఇతర పార్టీలు మోకరిల్లించాల్సిందే. అనేక విషయాలు బీజేపీ విజయానికి పనిచేస్తాయి. అది బయటకు చెప్పలేనివి కొన్ని అయితే.. మోదీ ఇమేజ్.. పరిపాలన మరికొన్ని కమలం పార్టీకి అనుకూలంగా మారుతున్నాయి. వరసగా కొన్ని దశాబ్దాలుగా అధికారానికి దూరంగా ఉంటున్న రాష్ట్రాల్లో సయితం బీజేపీ తన హవాను కొనసాగిస్తుంది. ఒక్కటి కాదు. రెండు కాదు దేశమంతా కాషాయ జెండా రెపరెపలాడనుంది. ఇక ఇతర పార్టీలు.. అంటే ప్రాంతీయ పార్టీలు కూడా తాము తప్పనిసరి పరిస్థితుల్లో బీజేపీకి తలవంచక తప్పదు. ఒకప్పుడు ఉత్తర భారతానికే పరిమితమయిన బీజేపీ ఇప్పుడు దక్షణాదిన కూడా విస్తరించింది. హర్యానా, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ లలో అధికారంలోకి వచ్చింది. బలహీనంగా ఉన్నచోట్ల పొత్తులతోనూ, బలమైన చోట ఒంటరిగా పోటీ చేస్తూ బీజేపీ స్వీప్ చేసేస్తుంది. ఇక తెలంగాణ, తమిళనాడుపై తర్వాత కమలనాథుల కన్ను పడుతుందని చెప్పాల్సిన అవసరం ఎంత మాత్రం లేదు. ఒడిశాలో కొన్ని దశాబ్దాల నుంచి బీజేపీ అధికారంలోకి రాలేదు. అక్కడ నవీన్ పట్నాయక్ పాతుకుపోయినా 2024 ఎన్నికల్లో మాత్రం ఆయనను ఓడించి ఒడిశా గద్దెనెక్కింది,ఈవీఎంల పై నెపం మోపినా వేస్ట్. ఎందుకంటే మోదీ చరిష్మా బలంగా పనిచేస్తుందని భావించడమే. ఒక రాష్ట్రంలో గెలుపు సాధించాలంటే కొన్నేళ్ల పాటు అక్కడ బీజేపీ ఫోకస్ చేస్తుంది. అక్కడ ప్రత్యర్థులను తనకున్న బలంతో అణిచివేయడం ప్రారంభిస్తుంది. ముందు జనం మైండ్ సెట్ చేస్తుంది. తర్వాత ఎన్నికల సమయానికి తాను ఆధిపత్యాన్ని కొనసాగిస్తుంది. కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బలహీనం కావడంతో రాష్ట్రాల్లో కూడా బీజేపీ తమ రాష్ట్రంలో అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనం నమ్మే పరిస్థితికి వచ్చింది. అందుకే ఇక దేశంలో ఇక ఏ పార్టీలూ మిగలవు. ఒకటే మిగిలే అవకాశాలున్నాయని విశ్లేషకులు సయితం అంటున్నారు. ఉన్న ప్రాంతీయ పార్టీలు బీజేపీ ముందు మోకరిల్లడం మినహా మరేమీ చేయలేని పరిస్థితి. అందుకే ఎన్నికల్లో ప్రత్యర్థులు గెలిస్తేనే జనం ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ వ్యతిరేకత, పాలనా అలసత్వం, బీజేపీ అలుపులేని పోరాటం ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించాయి.దశాబ్దానికి పైగా అధికారంలో ఉన్న తర్వాత, ప్రజల్లో ఆప్ మీద ఆకర్షణ తగ్గిపోయింది. ప్రత్యేకంగా మధ్య తరగతి వర్గాలలో అవినీతి వ్యతిరేక పోరాట యోధుడిగా కేజ్రీవాల్‌కున్న ప్రతిష్ఠ మసకబారింది. ఒకప్పుడు మధ్య తరగతి ప్రజల నాయకత్వంలో మొదలైన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో ఆయన చాంపియన్. అదే ఆయన స్థాపించిన పార్టీని పేదల్లోకి తీసుకెళ్లింది. అయితే పేదలు, కార్మిక వర్గం ఆయనను ఎప్పుడు వదిలేసిందో స్పష్టంగా తెలియదు.అవినీతి ఆరోపణలు, కీలక నేతలు జైలుకు వెళ్లడం, కేజ్రీవాల్ అరెస్ట్ లాంటివి ఆమ్ ఆద్మీ పార్టీ ప్రచారాన్ని దెబ్బ తీశాయి. ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా తర్వాత ఏర్పడిన శూన్యతను బీజేపీ చాలా త్వరగా తనకు అనుకూలంగా మలుచుకోగలిగింది.భారతీయ జనతాపార్టీకి ఉన్న విస్తృత వనరులు, ప్రభావ వంతమైన ఎన్నికల యంత్రాంగం, డబుల్ ఇంజిన్ అనే ప్రచారాస్త్రంలాంటివి దిల్లీ ప్రజలను ఆకర్షించాయి.బీజేపీకి ఇది చరిత్రాత్మక విజయం. 30 ఏళ్లలో బీజేపీ ఇన్ని సీట్లు సాధించడం ఇదే తొలిసారి. మార్పు అనే ఆ పార్టీ సందేశం ప్రజల్లో భావోద్వేగాన్ని రాజేసింది. బీజేపీకున్న రాజకీయ ఆర్థిక బలం ఈ భావోద్వేగానికి కలగలసి విజయాన్ని తీసుకువచ్చింది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 40 ఏళ్లు దేశంలో ఏకచత్రాధిపత్యం సాగించింది కాంగ్రెస్ పార్టీ. కేంద్రంలోనూ, రాష్ట్రాలోలనూ ఆ పార్టీనే అధికారంలో ఉండేది. అయితే ఎప్పుడూ కాంగ్రెస్ తమది డబుల్ ఇంజిన్ సర్కార్ అని చెప్పుకోలేదు. ఎందుకంటే అప్పుడు ప్రత్యర్థి పార్టీలు కూడా బలంగా లేవు. నాడు కాంగ్రెస్‌కు రాజకీయ, సామాజిక సమీకరణలు సహకరించాయి. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. బీజేపీ క్రమంగా పుంజుకుని.. కాషాయ భారతంగా మారిపోయింది. వరుసగా రాష్ట్రాలు బీజేపీ ఖాతాలో చేరుతున్నాయి.దేశంలో 28 రాష్ట్రాలు ఉన్నాయి. అందులో 20 రాష్ట్రాల్లో సొంతంగా లేదా మిత్ర పక్షాలతో కలిపి బీజేపీ అధికారంలో ఉంది. ఉత్తరాదితోఖపాటు పశ్చిమ, మధ్య భారత్‌లోని అనేక రాస్త్రాల్లో అధికారంలోకి వచ్చింది. ఇక ఈశాన్య రాష్ట్రాల్లోనూ హవా చాటుకుంది. ఇక దక్షిణాన చూస్తే ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. తెలంగాణలో బలమైన ప్రతిపక్షంగా ఉంది. కర్ణాటకలో అధికాం చేపట్టింది. మరో చాన్స కోసం ఎదురు చూస్తోంది. కేరళ, తమిళనాడుమాత్రం బీజేపీకి చిక్కడం లేదు. ఇక విపక్షాలను చూస్తే కాంగ్రెస్ హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే అధికారంలో ఉంది. కేరళలో వామపక్ష పార్టీలు, తమిళనాడులో డీఎంకే, పశ్చిమబెంగాళ్‌లో తృణమూల్ కాంగ్రెస్, పంజాబ్లో ఆప్ అధికారంలో ఉన్నాయి. ఇక జమ్మూ కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ అధికారంలోకి వచ్చింది. అంటే ప్రత్యర్థి పార్టీలన్నీ కలిసి కూడా 8 రాష్ట్రాల్లోనే అధికారంలో ఉన్నాయి. మిగిలిన రాష్ట్రాల్లో బీజేపీ, దాని మిత్ర పక్షాలు అధికారంలో ఉన్నాయి.ఇక మిగిలిన ఎనిమిది రాష్ట్రాల్లోని పశ్చిమబెంగాల్, తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌పై బీజేపీ కన్నేసింది. వచ్చే ఎన్నికల్లో ఈ రాష్ట్రాలను కూడా తమ ఖాతాలో వేసుకోవాలని భావిస్తోంది. ఇందుకు ఇప్పటికే ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. తర్వాత మిగిలిన నాలుగు రాష్ట్రాల్లోనూ కాషాయ జెండా ఎగురవేయాలని భావిస్తోంది. మొత్తంగా బీజేపీ దూకుడు చూస్తుంటే దేశం మొత్తం కాషాయ మయం చేయాలని బీజేపీ ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈమేరకు విస్తరణకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది. ఇక విపక్షాల అనైక్యత బీజేపీకి కలిసి వస్తోంది. ఒకప్పుడు కాంగ్రెస్ ఇతర ప్రంటులను కూల్చేది. లేదంటే తమ చెప్పు చేతల్లో పెట్టుకునేది. ఇప్పుడు బీజేపీ ఎన్డీఏ యేతర రాష్ట్రాలను ఇలాగే కబ్జా చేస్తోంది

# ఇంట్లో మొక్కలు పెంచితే.. బోలెడన్ని ప్రయోజనాలు

## గాలిని శుభ్రం చేసే శక్తి మొక్కలకు ఉంది

## వీటి నుంచి అదే పనిగా స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల

## ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం

## ఇంటి మొక్కలతో నాణ్యమైన నిద్ర, ఆరోగ్యం



కొందరు ఇంట్లో కొంచెం ఖాళీ స్థలం ఉన్నా దాన్ని మొక్కలతో నింపేస్తారు. పూల కుండీల్లో తమకు నచ్చిన మొక్కలను పెంచుకుంటూ, ప్రాణంగా చూసుకుంటారు. మొక్కలపై, పర్యావరణంపై ప్రేమతోనే అనుకోకండి. మొక్కలను పెంచడం వల్ల అదనంగా మనకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ మధ్య సోషల్ మీడియాలో ఒక అంశం తెగ ట్రెండింగ్ అయింది. కూలర్ లో నీళ్లు పోస్తున్న ఫొటోను పెట్టి.. 'మొక్కలకు నీళ్లు పోస్తే ఈ అవస్థ తప్పేదిగా' అంటూ క్యాప్షన్ పెట్టారు. ఇది చాలా మందిని ఆలోచింపచేసింది. ఇందులో నిజంగా ఎంతో అర్థం ఉండడంతో తెగ షేర్ కూడా అయింది. అవును నిజమే, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటికి నీళ్లు పోసి, అవి చెట్లుగా మారితే బతికి ఉన్నంత కాలం అవి మనకు నీడను ఇవ్వడమే కాదు. ఎంతో కాలుష్యాన్ని తగ్గిస్తాయి. వేడి నుంచి ఉపశమనాన్ని, పర్యావరణ కాలుష్యం నుంచి రక్షణనిచ్చే చెట్లకు ప్రాధాన్యం ఇవ్వడం చాలా అవసరం.

**వాయు నాణ్యత**

ఇంట్లో ఎయిర్ ప్యూరిఫయర్ అవసరం నేడు ఎంతో ఉంది. దీనికి కారణం వాయు, పారిశ్రామిక కాలుష్యం అధికం కావడమే. ఇంట్లో ఒక ప్యూరిఫయర్ ఉంటే ఎంత మేలు చేస్తుందో తెలియదు కానీ, ఒక్క చెట్టు ఉంటే అంతకంటే ఎక్కువ మేలు చేస్తుందని చెప్పొచ్చు. మొక్కలు సహజంగానే గాలిని ఫిల్టర్ చేసే సాధనాలు. గాల్లోంచి హాని కారకాలను తొలగిస్తాయి. ఇంట్లోని కుండీల్లో పెంచుకునే స్పైడర్ ప్లాంట్స్, పీస్ లిల్లీస్ తదితర మొక్కలు హానికారక టాక్సిన్లను తొలగిస్తాయి. ఇంట్లో గాలి నాణ్యతను పెంచుతాయి.

**ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం**

ఇంట్లో మొక్కలతో మరో ప్రయోజనం మనలో ఒత్తిడి తగ్గుతుంది. ఆందోళన కూడా ఉపశమిస్తుంది. ఎందుకంటే మొక్కల నుంచి స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల అవుతుంది. అది మనసుకు ఉల్లాసాన్నిస్తుంది. మొక్కలు చుట్టూ ఉంటే మరింత సమర్థవంతంగా పనిచేస్తారని, జ్ఞాపకశక్తికి చురుగ్గా మారుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడుపై మొక్కలు చూపించే సానుకుల ఫలితాలే దీనికి కారణం.

**వ్యాధి నిరోధక శక్తి**

ఇంట్లో పెంచుకునే మొక్కలతో వ్యాధి నిరోధక శక్తి బలపడుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. మొక్కలు ఫైటోసైడ్స్ ను విడుదల చేస్తాయి. బ్యాక్టీరియా, వైరస్ పై పోరాడడంలో సాయపడే సహజ రసాయనం ఫైటోసైడ్స్.

**నాణ్యమైన నిద్ర**

మొక్కలు మన నిద్ర నాణ్యతను కూడా పెంచుతాయి. ఎందుకంటే మొక్కల నుంచి మనకు చక్కని ఆక్సిజన్ అందడం వల్ల నిద్ర నాణ్యత మెరుగు పడుతుంది. ఒత్తిళ్లు కూడా తగ్గుతాయి. కనుక మంచి నిద్ర సాధ్యపడుతుంది.

# రోజువారీ ఇవి అందేలా చూసుకుంటే.. జుట్టు రాలడాన్ని నివారించవచ్చు!

**శిరోజాలకు పోషకాల అవసరం ఎంతో**

**బయోటిన్, విటమిన్ ఈ, సీ, ఏ అందేలా చూసుకోవాలి**

**ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తోనూ ప్రయోజనం**



శిరోజాలు రాలిపోవడం వెనుక ఎన్నో కారణాలు ఉంటాయి. పోషకాలు లోపించొచ్చు. లేదంటే ఒత్తిడి, ఆందోళన కారణం కావచ్చు. హార్మోన్లలో మార్పులతోనూ శిరోజాలు రాలిపోయే సమస్య ఎదురవుతుంది. అయితే కారణాన్ని గుర్తిస్తే ఈ సమస్యను సులభంగానే నయం చేసుకోవచ్చు. నివారించలేని సమస్య ఇది కానే కాదు. ముఖ్యంగా శిరోజాలకు బలాన్నిచ్చే ముఖ్యమైన పోషకాలు కొన్ని ఉన్నాయి. వీటిని రోజువారీ ఆహారం రూపంలో అందేలా చూసుకోవాలి.

**బయోటిన్**

ఇది బీ 7 విటమిన్. ఇది లోపించడం వల్ల శిరోజాలకు బలం తగ్గుతుంది. బయోటిన్ లోపించినప్పుడు జుట్టు కుదుళ్లకు సరిపడా ఆక్సిజన్ సరఫరా కాదు. దీంతో జుట్టు కుదుళ్లు బలహీనపడతాయి. దాంతో జుట్టు రాలుతుంది. 18 ఏళ్లు నిండిన వారు ప్రతి రోజూ 30 ఎంసీజీ నుంచి 100 ఎంసీజీ వరకు బయోటిన్ అందేలా చూసుకోవాలి. బయోటిన్ కొంచెం ఎక్కువైనా మూత్రం ద్వారా విసర్జితం అవుతుంది.

**విటమిన్ ఏ**

సాధారణంగా విటమిన్ ఏ అంటే కంటి ఆరోగ్యానికే అనుకుంటుంటాం. కానీ, ఇది శిరోజాల ఎదుగుదలకూ ముఖ్యమే. విటమిన్ ఏ ఎక్కువైనా ప్రమాదమే. అందుకని రోజులో 900 ఎంసీజీ పరిమాణం మించకుండా విటమిమన్ ఏ తీసుకోవచ్చు. ఎక్కువ తీసుకుంటే అదనపు మొత్తాన్ని మన శరీరం మూత్రం ద్వారా బయటకు పంపలేదు. శరీరంలోనే నిల్వ చేసుకుంటుంది. కనుక మోతాదు మించకూడదు.

**ఐరన్**

మన శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ ను ఎర్ర రక్త కణాలు చేరవేస్తాయి. అప్పుడు జీవక్రియలు సాఫీగా నడుస్తాయి. కనుక ప్రతి ఒక్కరూ ఐరన్ లోపం లేకుండా చూసుకోవాలి. ఐరన్ లోపిస్తే జుట్టు కూడా రాలిపోతుంది. రోజులో పెద్దవారు గరిష్టంగా 45 ఎంజీ మించకుండా ఐరన్ అందేలా చూసుకోవాలి.

**ఒమెగా 3**

ఇవి మంచి కొవ్వులు. జుట్టు ఎదిగేందుకు సైతం ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉపయోగపడుతాయి. జుట్టు రాలిపోతున్న వారికి ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, 6 యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లను ఇచ్చి చూసినప్పుడు మంచి ఫలితాలు కనిపించాయి.

**విటమిన్ డీ**

విటమిన్ డీ లోపం అలోపీసియాకు దారితీస్తుంది. అంటే మహిళల్లో బట్టతలను ఇలా చెబుతారు. వెంట్రుకలకు సంబంధించి కొత్త ఫాలికల్స్ ఏర్పడడంలో విటమిన్ డీ ప్రభావం ఉంటుందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. పెద్దలు రోజువారీ 600 ఐయూల మేరకు విటమిన్ డీ అందేలా చూసుకోవాలి.

**విటమిన్ ఈ**

విటమిన్ ఈ కూడా జుట్టు ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరం. ఇది లోపించినా జుట్టు రాలిపోవచ్చని పలు అధ్యయనాలు వెల్లడించాయి. రోజువారీగా 3-4 ఎంజీ మేర తీసుకోవచ్చు.

**విటమిన్ సీ**

వ్యాధి నిరోధక శక్తిని విటమిన్ సీ పెంచుతుంది. చర్మం, శిరోజాల ఆరోగ్యానికి కారణమయ్యే కొల్లాజెన్ ను పెంచుతుంది. రోజులో 50-75 ఎంజీ మధ్య విటమిన్ సీని ఆహారం ద్వారా అందేలా చూసుకోవాలి. పోషకాల లోపం లేకుండా జాగ్రత్త పడిన తర్వాత కూడా జుట్టు రాలే సమస్య తగ్గకపోతే.. అప్పుడు వైద్యుల సలహా అవసరపడుతుంది.

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
బుధవారం|తెలంగాణ
12 ఫిబ్రవరి 2025
cknews@gmail.com



Follow:
@cknews



ప్రణీత సుభాష్ ఎలాంటి డ్రెస్ అయినా ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌గా చేసుకోవచ్చు

# ఆ హీరోతో సాయి పల్లవి సినిమా?

ఈ కాలంలో ఇలాంటి అమ్మాయిని మేం ఎక్కడా చూడలేదు. సాయి పల్లవి గురించి ఎవరిని అడిగినా చెప్పే మాట ఇదే. తన అందం, అభినయంతో తక్కువ కాలంలోనే సౌత్ లో స్టార్ హీరోయిన్ గా పేరు తెచ్చుకుంది సాయి పల్లవి. ఆమె ఇప్పటివరకు చేసిన సినిమాలోని పాత్రలన్నీ ప్రత్యేకమైనవే. సౌత్ లో తనకున్న క్రేజ్ మామూలుది కాదు.అందరి హీరోయిన్లలా కాకుండా సాయి పల్లవి చాలా సింపుల్ గా ఉంటుంది. మేకప్ వేసుకోదు, ఎలాంటి హంగామా చేయదు, ఎక్స్‌పోజింగ్ చేయదు, తన సింప్లిసిటీతనే ఆడియన్స్ ను కట్టిపడేసే సాయి పల్లవి సినిమాల ఎంపిక విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉంటుంది. ఇప్పటివరకు అమ్మడు రొమాంటిక్ సీన్స్ చేసింది లేదు.గతేడాది శివ కార్తికేయన్ తో నటించిన అమరన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న పల్లవి తాజాగా టాలీవుడ్ యువసామ్రాట్ అక్కినేని నాగ చైతన్యతో కలిసి తండేల్ లో నటించి మరో సూపర్ హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. వరుస హిట్లతో దూసుకెళ్తున్న సాయి పల్లవి తాజాగా ఓ రొమాంటిక్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ కు ఇచ్చినట్టు కోలీవుడ్ వర్గాల్లో వార్తలు



వినిపిస్తున్నాయి.రాజ్ కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వంలో తమిళ స్టార్ హీరో శింబు హీరోగా నటిస్తున్న %ూ=%49 సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా నటించనున్నట్టు సమాచారం. డాన్ పిక్చర్స్ బ్యానర్ లో రూపొందనున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే మొదలైంది. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న %ూ=%49ను డిసెంబర్ లో రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట.శింబు సినిమాలంటే రొమాంటిక్ సీన్స్ ఎక్కువగా ఉంటాయి. హీరోయిన్లతో లిప్ లాక్ సన్నివేశాలు, రొమాన్స్ ఆయన సినిమాల్లో దాదాపు కచ్చితంగా ఉంటాయి. అలాంటి శింబు సినిమాలో సాయి పల్లవి ఎలా నటిస్తుందని కొంతమంది అంటుంటే, ఈ సినిమా కథ ఎలాంటిదో, తన లిమిట్స్ దాటి సాయి పల్లవి ఎప్పుడూ నటించదని మరికొంత మంది అంటున్నారు. ఏదైనా ఈ విషయంలో అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది.



భాగ్యశ్రీ బోర్స్ యొక్క తాజా లుక్ మిమ్మల్ని విస్మయానికి గురి చేస్తుంది

# పిక్‌టాక్ : తెలుగమ్మాయి ఐకానిక్ ఫోజ్

తెలుగు అమ్మాయిలకు హీరోయిన్స్‌గా అవకాశాలు రావు, తెలుగు అమ్మాయిలు సినిమా ఇండస్ట్రీలో ప్రయత్నాలు చేయడం వృధా అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తూ ఉంటారు. అలాంటి సమయంలో తెలుగు అమ్మాయి ఈషా రెబ్బ హీరోయిన్‌గా మంచి అవకాశాలు దక్కించుకుంటుంది. ఇప్పటి వరకు పలువురు యంగ్ స్టార్ హీరోల సినిమాల్లో నటించింది. అతి కొద్ది మంది తెలుగు అమ్మాయిలు మాత్రమే హీరోయిన్స్‌గా రాణిస్తున్న ఈ సమయంలో ముద్దుగుమ్మ ఈషా రెబ్బకి మంచి అవకాశాలు వచ్చాయి. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంది.2012లో లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆ సినిమాలో పెద్దగా గుర్తింపు లేని పాత్ర అయినా ఆ తర్వాత తనకంటూ ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా కష్టపడింది. పేరు విభిన్నంగా ఉండి, తెలుగు అమ్మాయి కాకపోయి ఉండవచ్చు అని చాలా మంది అనుకున్నారు. ఇండస్ట్రీలో ఈషా రెబ్బా అంటే ఉత్తరాది అమ్మాయి అనే అభిప్రాయం ఉంది. అలా కొన్ని ఆఫర్లు ఈ అమ్మడు దక్కించుకుని ఉంటుంది అనేది కొందరి అభిప్రాయం. మొత్తానికి టాలీవుడ్‌లో మంచి ఆఫర్లను సొంతం చేసుకున్న ఈషా సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది.బాలీవుడ్ ముద్దుగుమ్మలకు ఏమాత్రం తగ్గకుండా, టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌తో సమానంగా అందంగా కనిపించే ఈషా రెబ్బ సోషల్ మీడియాలో షేర్ చేసే ఫోటోలు ఎప్పుడూ వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా మరోసారి ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. వైట్ టీషర్ట్ బ్లూ జీన్స్‌తో ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఐకానిక్ ఫోజ్ తో అందరి దృష్టి ఆకట్టుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్, ఈ అమ్మడి సొంతం అంటూ మరోసారి నెటిజన్స్ ఈ ఫోటోలను తెగ లైక్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి ముద్దుగుమ్మ నార్త్ అమ్మాయి అయ్యి ఉంటే కచ్చితంగా టాలీవుడ్‌లో టాప్ స్టార్స్‌తో నటించే అవకాశాలు వచ్చేవి అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు.సినిమాలు మాత్రమే కాకుండా వెబ్ సిరీస్‌ల్లోనూ కనిపించిన ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాలు, సిరీస్‌ల్లో నటించాలని భావిస్తుంది. గత ఏడాది పెద్దగా గుర్తింపు తెచ్చే పాత్రలు ఏమీ దక్కించుకోలేక పోయింది. కనీసం ఈ ఏడాదిలో అయినా మంచి ఆఫర్లు



వస్తాయనే నమ్మకంతో వెయిట్ చేస్తుంది. అందమైన ఈషా రెబ్బకి టాలీవుడ్‌లో స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశం రాకపోవడం దారుణం అంటూ కొందరు ఆమె ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.